# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 209, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -24 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## అదానీ : విస్తరణ వెనుక మతలబు

అదానీ వ్యాపార సామ్రాజ్య విస్తరణ అవినీతి మయం..

అనుమానాలే కాదు.. ఆధారాలూ ఉన్నాయా?



విజయవాడ, : అదానీ వ్యాపార సామ్రాజ్యం అత్యంత వేగంగా విస్తరించడం వెనుక రాజకీయ అండదం డలున్నాయన్న ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. ఆయన వ్యాపార మిగతా..2లో

### ఏపీ అసెంబ్లీ సమావేశాలు

## నిరవధిక వాయిదా



2లో

అమరావతి : ఏపీ శాసన సభ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ మేరకు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిరవధిక వేయిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సభలో మొత్తం 21 ప్రభుత్వ బిల్లులకు ఆమోదం లభించింది. సభ మొత్తం 59 గంటల 57 నిమిషాల పాటు సభ కొనసాగింది. ఈ సభల్లో 75 ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాలు పదిరోజులపాటు కొనసాగాయి. అంతేకాక.. సీఎం చంద్రబాబు నాయుడితోపాటు మంత్రులు ఎనిమిది ప్రకటనలు చేశారని స్పీకర్ చెప్పారు. ఈ సభలో రెండు లఘు చర్చలతో పాటు, మూడు ప్రభుత్వ తీర్మానాలను ఆమోదించారని గుర్తు చేశారు. సభలో వివిధ అంశాలపై 120 మంది సభ్యులు ప్రసంగించారని పేర్కొన్నారు.

### వైసీపీని వదిలేది లేదు..

## : పవన్ మరోసారి!



అమరావతి : ఈ నిధులు మళ్లించిన వారు ఎంత పెద్ద వారైనా వదిలి పెట్టేది లేదంటూ.. వైసీపీ హయాంలో పంచాయతీరాజ్ మంత్రిగా వ్యవహరించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా పవన్ హెచ్చరికలు జారీ చేశారు.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి వైసీపీ నాయకులకు అసెంబ్లీ వేదికగా హెచ్చరించారు. వైసీపీ నేతలను వదిలేది లేదన్నారు"అన్నింటిలోనూ అవకతవకలే" అని పవన్ చెప్పారు. "గత ప్రభుత్వం ఏం చేసిందంటే..అన్నింటిలోనూ అవకతవకలు చేసింది.

## అదానీని వెంటనే అరెస్టు చేయాలి: పీసీసీ అధ్యక్షుడు మహేష్



హైదరాబాద్ : తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తాజాగా గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అదానీపై కేసు పై మాట్లాడుతూ.. అమెరికా అధికారులు గౌతమ్ అదానీ కుంభకోణాన్ని బట్ట బయలు చేశారని.. వెంటనే అతన్ని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అదానీ దాదాపు రూ.2వేల కోట్ల మేర లంచాలు పంచారు. ఆయన అవినీతిపై రాహుల్ గాంధీ ఎన్నిసార్లు చెప్పినా ఎవ్వరూ స్పందించలేదని మహేష్ కుమార్ అన్నారు.అదానీ పై వచ్చినటువంటి అవినీతి ఆరోపణలపై విచారన జరిపేందుకు తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. అదానికీ రూ.వేల కోట్లు రుణాలు ఇచ్చారని తెలిపారు.

## క్యా సీన్ హై.. 'షేక్' హ్యాండ్‌తో "షాక్"...!!




- పవన్ కళ్యాణ్‌తో వైసీపీ ఎమ్మెల్సీ బొత్స చేతులు
- ఎదురెదురుగా కరచాలనం కారణం అదేనట!

అమరావతి : ఏపీ అసెంబ్లీ వద్ద శుక్రవారం జరిగిన సంఘటనతో అందరూ ఆశ్చర్యకితులయ్యారు. ఒకరేమో డిప్యూటీ సీఎం హెూదాలో ఉన్నారు.

### ఆంధ్రప్రదేశ్ పీఏసీ ఛైర్మన్‌గా పులపర్తి ..

## ఉత్కంఠకు తెర!



2లో

అమరావతి, : ఆంధ్రప్రదేశ్ పీఏసీ ఛైర్మన్‌గా పులపర్తి రామాంజనేయులు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా శ్రీరాం రాజగోపాల్, బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, ఆరిమిల్లి రాధాకృష్ణ, అశోక్ రెడ్డి, బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనంద్‌బాబు ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన ఎన్నికలో కూటమి ఎమ్మెల్యేలు ఓటు హక్కు వినియోగించుకొని.. పులపర్తి రామాంజనేయులను ఎన్నుకున్నారు.పీఏసీ సభ్యులకు తొలిసారిగా ఎన్నిక జరిగింది. మొత్తం 12 మంది సభ్యుల పదవులకు ఎన్నిక జరిగింది. సంఖ్యా బలం లేకపోయినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బరిలోకి దిగింది. ఆ పార్టీ తరఫున మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ వేశారు. దీంతో ఎన్నిక అనివార్యంగా మారింది. ఆ ఎన్నికలో పులపర్తి రామాంజనేయులను విజయం వరించింది.అసెంబ్లీ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూశారని ఆరోపించారు. 2047 విజన్ డాక్యుమెంట్ తెచ్చాం.. అనివార్య పరిస్థితుల్లో మిగతా..2లో

### బంగాళాఖాతంలో అల్పపీడనం,

## ఏపీకి తుఫాను ముప్పు



విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి తుఫాను గండం పొంచి ఉంది. బంగాళాఖాతంలో మంగళ వారం ఏర్పడే అల్పపీడనంతో దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తా యని ఐఎండి హెచ్చ రించింది.దక్షిణ అండమాన్ సమీపంలో గురువారం ఏర్పడిన ఉపరితల ఆవర్తన

## భారీ ఎన్‌కౌంటర్.. 10 మంది మావోయిస్టులు మృతి



ఛత్తీస్‌గడ్ : ఛత్తీస్‌గడ్ సుక్మా జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది.బస్తర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పి.సుందర్‌రాజ్ శుక్రవారం తెల్లవారుజామున ఎన్‌కౌంటర్ జరిగినట్లు ఎన్ కౌంటర్ జరిగినట్లు ధ్రువీకరించారు. 10మంది మావోయిస్టులు మృతి చెందారు .అయితే మృతి చెందిన వారిలో కీలక నేతలు ఉన్నట్లు సమా చారం. ఘటనా స్థలం నుంచి మిగతా..2లో

## ఢిల్లీలోని 113 ప్రవేశ మార్గాల వద్ద నిఘా ఉండాల్సిందే : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, : దేశరాజధాని ఢిల్లీలో కాలుష్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీలో గత కొంతకాలంగా తీవ్ర వాయుకాలుష్యం కొనసాగుతోంది. నిత్యావసరేతర వస్తువులు తీసుకొచ్చే ట్రక్కులు నగరంలోకి ప్రవేశించకుండా పోలీసు బలగాలను మిగతా..2లో



## వైఎస్ షర్మిల : ప్రభాస్‌తో నా సంబంధం ఉందని వైసీపీ..!!

### ప్రభాస్ తో రిలేషన్ పై ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్ : ప్రభాస్‌తో సంబంధం పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ వ్యాఖ్యలు శుక్రవారం హైదరాబాద్‌లోని లోటస్ పాండ్ వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో చేసిన షర్మిల, జగన్ మోహన్ రెడ్డి మరియు మిగతా..2లో

## 2 లక్షలకు పైగా మెజార్టీలో ప్రియాంకాగాంధీ

వయనాడ్ ఉపఎన్నికలో పోటీ చేసిన ప్రియాంక

గతంలో 4.3 లక్షల మెజార్టీతో గెలుపొందిన రాహుల్

రాహుల్ రాజీనామాతో వయనాడ్ కు ఉపఎన్నిక



ఢిల్లీ: కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసిన సంగతి తెలిసిందే. కేరళలోని వయనాడ్ పార్లమెంటు స్థానానికి జరిగిన ఉపఎన్నికలో ఆమె పోటీ చేశారు. ఎన్నికల ఫలితాల్లో ఆమె జోరు చూపిస్తున్నారు. ప్రస్తుతం ఆమె 2 లక్షలకు పైగా మెజార్టీతో కొనసాగుతున్నారు. ఈ ఎన్నికలో ప్రియాంకపై బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్, సీపీఐ అభ్యర్థి సత్య మొకేరి పోటీలో ఉన్నారు. 2019 లోక్ సభ ఎన్నికల్లో వయనాడ్ స్థానం నుంచి రాహుల్ గాంధీ 4.3 లక్షల మెజార్టీతో గెలుపొందారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో రాహుల్ 3.6 లక్షల మెజార్టీతో విజయం సాధించారు. అయితే యూపీలోని రాయ్ బరేలీ స్థానం నుంచి కూడా గెలుపొందిన రాహుల్... వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో అక్కడ ఉపఎన్నిక జరిగింది. ఈ స్థానంలో ప్రియాంక బరిలోకి దిగారు. నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగింది.

తన విజయంపై ప్రియాంక స్పందిస్తూ... వయనాడ్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. మీరు నాపై ఉంచిన నమ్మకానికి ఎంతో సంతోషిస్తున్నానని చెప్పారు. ఈ విజయం మీదేనని అన్నారు. పార్లమెంట్ లో మీ గొంతుకనవుతానని... వయనాడ్ గళం వినిపించేందుకు ఎదురుచూస్తున్నానని చెప్పారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. మరోవైపు సోమవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. దీంతో, సోమవారమే ఎంపీగా ప్రియాంకాగాంధీ ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. తన సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి లోక్ సభలోకి ప్రవేశించి... ఎంపీగా ఆమె ప్రమాణస్వీకారం చేయనున్నట్టు సమాచారం. గాంధీ కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్యులు పార్లమెంట్ ఉభయ సభల్లో ఉండటం గమనార్హం. ఇప్పటికే రాహుల్ గాంధీ లోక్ సభలో, సోనియాగాంధీ రాజ్యసభలో సభ్యులుగా ఉన్నారు. ఇప్పుడు ప్రియాంక లోక్ సభలోకి అడుగుపెట్టబోతున్నారు.

### రాహుల్ గాంధీకి మతిమరుపు

## పెరిగిపోయింది : కిషన్ రెడ్డి



హైదరాబాద్: ఆర్థిక రాజధాని, వ్యవసాయం లో కీలక పాత్ర పోషించే మహారాష్ట్ర లో బీజేపీ గెలవడం సంతోషం అని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిన డబల్ ఇంజన్ సర్కార్ పై మహారాష్ట్ర ప్రజలు అత్యధిక ఓట్లు, సీట్లు ఇచ్చారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో రిజర్వేషన్ లు ఎత్తివేస్తారని చేసిన ప్రచారం తో కాంగ్రెస్ లబ్ధి పొందింది. కాంగ్రెస్ పార్టీ కులం, మతం, భాష పేరుతో గురివింద గింజ సామెత గా ప్రచారం చేసింది. అన్ని రకాల నష్టాలకు, ప్రజల ఇబ్బందులకు గురి చేసిన పార్టీ కాంగ్రెస్ అని కిషన్ రెడ్డి అన్నారు. ఇక రాహుల్ గాంధీకి మతిమరుపు పెరిగిపోయింది. అత్యధిక కాలం ఈ దేశంలో కాంగ్రెస్ పాలించింది అనే అంశాన్ని మరిచిపోయారు. అంతటికీ బీజేపీ కారణం అని ప్రచారం చేస్తున్నారు. జార?ండ్, మహారాష్ట్రల్లో కలిపితే ఆ పార్టీ 30 సీట్లు దాటే పరిస్థితి లేదు. మహారాష్ట్రలో విపక్ష హెూదా కూడా కాంగ్రెస్ కు రాలేదు అని కిషన్ రెడ్డి అన్నారు.

# వైసీపీని వదిలేది లేదు.. : పవన్ మరోసారి!

మొదటి పేజి తరువాయి

అనేక నిధులను దారి మళ్లించారు" అని పవన్ చెప్పారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు పవన్‌సమాధానాలు చెప్పారు.ఉపాధి హామీ పథకాన్ని డిమాండ్ ఆధారిత పథకమని పవన్ తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లోని వారిని కూడా 100 రోజులపాటు పనిలోకి తీసుకునే వెసులుబాటు ఈ పథకానికి మాత్రమే ఉందన్నారు. దీనిలో ఎలాంటి నైపుణ్యం అవసరం లేదన్నారు. కేంద్రం అనేక కోట్ల రూపాయల నిధులు ఇచ్చిందని అయితే.. ఈ మొత్తాన్ని ఎలాంటి లెక్కలు, పద్దులు కూడా లేకుండా జగన్ సర్కారు దారి మళ్లించిందని తెలిపారు. ప్రతి రూపాయినీ వెలికి తీసే పనిని చేపట్టామన్నారు.ఈ నిధులు మళ్లించిన వారు ఎంత పెద్ద వారైనా వదిలి పెట్టేది లేదంటూ.. వైసీపీ హయాంలో పంచాయతీరాజ్ మంత్రిగా వ్యవహరించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా పవన్ హెచ్చరికలు జారీ చేశారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో పనులు పారదర్శకంగా చేపడుతున్నట్టు తెలిపారు. కొత్తగా పనికోసం నమోదు చేసుకున్న వారికి జాబ్ కార్డులు 15 రోజుల్లోగా ఇస్తున్నామన్నారు. అవినీతికి పాల్పడిన నేతలనేకాదు.. వారికి సహకరించిన అధికారులపైనా చర్యలు తీసుకుంటున్నట్టు పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా

మొదటి పేజి తరువాయి

ఇక ఈ సమావేశాల్లోనే డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరిగిందన్నారు. అదే విధంగా మూడు కమిటీలకు ఎన్నిక కూడా జరిగిందని స్పీకర్ తెలిపారు.మరోవైపు.. రాష్ట్ర శాసనమండలిని నిరవధిక వాయిదా వేస్తున్నట్టు చైర్మన్ మోషేన్ రాజు తెలిపారు. మొత్తం 08 బిల్లులను మండలి ఆమోదించింది. చెత్త పన్ను విధిస్తూ గత ప్రభుత్వం చేసిన చట్టాన్ని మండలి రద్దు చేసింది. అదేవిధంగా లోకాయుక్త సవరణ బిల్లు 2024 కు ఆమోదం పలికింది. సహజవాయువు వినియోగంపై జీఎస్టీ పన్నును తగ్గిస్తూ జీఎస్టీ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. గూడ్స్ అండ్ సర్వీసెస్ సవరణ బిల్లు 2024ను శాసనమండలి ఆమోదించింది. ఈ రెండు సభలు ఈ నెల 11న ప్రారంభమైన విషయం తెలిసిందే.కాగా, వైఎస్‌ఆర్‌సీపీ తాజాగా జరిగిన అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించింది. తమకు ప్రతిపక్ష హెూదా ఇవ్వనందుకు సమావేశాలకు హాజరుకాలేమని ఆ పార్టీ నేత జగన్ చెప్పారు. కేవలం శాసన మండలికి మాత్రం వైఎస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ప్రశ్నోత్తరాల సమయంలోవైఎస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ టీడీపీ మంత్రుల మధ్యలు మాటలయుద్ధం సాగింది.

## అదానీని వెంటనే అరెస్టు చేయాలి : పీసీసీ అధ్యక్షుడు మహేష్

మొదటి పేజి తరువాయి

ప్రధాని నరేంద్ర మోడీ అండతో అనేక విమానాశ్రయ కాంట్రాక్టులు దక్కించుకొని అవినీతి సామ్రాజ్యం స్థాపించారు. 2014 తరువాత అదానీ సంపద ఎలా పెరిగిందో చూశాం. రూ.100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పి సీఎంలను జైలులో వేశారు. మరి రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడిన అదానీపై చర్యలు ఏవి అని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు.కాగా, అదానీ గ్రూప్ 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభం పొందే సోలార్ పవర్ ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లను లంచాలు ఇచ్చేందుకు ఆఫర్ చేసినట్లు అమెరికా ప్రాసిక్యూటర్లు తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఆ తర్వాత అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం తెలియజేసి నిధులు సమీకరించేందుకు అదానీ గ్రూప్ ప్రయత్నాలు చేసినట్లు ఆరోపించింది.

## ఆంధ్రప్రదేశ్ పీఏసీ ఛైర్మన్‌గా పులపర్తి .. ఉత్కంఠకు తెర!

మొదటి పేజి తరువాయి

1999లో ధరలు పెంచామని వివరించారు. ప్రజలు నమ్మారు.. మార్చుక్లర్లేని విధంగా 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేశామని చెప్పారు. నేర రాజకీయాలు చేస్తాం అంటే ఊరుకునేది లేదన్న సీఎం సంపద కలిగిన, ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన ఏపీ తమ లక్ష్యం అని స్పష్టం చేశారు.'చంద్రబాబు 4.0లో వెర్షన్ వన్ ఇప్పుడు ప్రారంభమైంది. నేను ఐదోసారి ముఖ్యమంత్రిగా వస్తా. డిసెంబర్ నుంచి అమరావతి పనులు ప్రారంభం అవుతాయి. 6 నెలల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్స్‌తో పాటు.. ఆలిండియా సర్వీసెస్ ఆఫీసర్ల క్వార్టర్స్ నిర్మాణం పూర్తవుతుంది. మూడేళ్లలో అమరావతికి ఓ రూపం తెస్తాం. 2027నాటికి పోలవరం పూర్తి చేస్తాం. డిసెంబర్ నుంచి నేను కూడా గేర్ మార్చుకుంటా. మీరు కూడా నాతో కలిసి పనిచేయాలి. అమరావతి పూర్తయి ఉంటే.. ఏడాదికి రూ.10 నుంచి రూ.15 వేల కోట్లు వచ్చేవి' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.అక్రమాల్లో జగన్ పేరుప్రపంచ వ్యాప్తంగా వినిపిస్తోంది. అవినీతి మూలాలన్నీ జగన్ వైపు చూపిస్తున్నాయి. గంగవరం వాటాలను రూ.651 కోట్లకు అదానీకి ఇచ్చారు. జగన్ స్కామ్‌లపై మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి' అని బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్‌రాజు వ్యాఖ్యానించారు.ఏపీ అసెంబ్లీ నిరవధికంగా వాయిదా పడింది. 10 రోజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలు సాగాయి. 59 గంటల 57 నిమిషాల పాటు సభ సాగింది. 75 ప్రశ్నలకు మంత్రుల సమాధానాలు చెప్పారు. 21 బిల్లులకు ఆమోదం లభించింది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం, ఏపీకి తుఫాను ముప్పు

మొదటి పేజి తరువాయి



ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో శనివారం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. ఆ తర్వాత రెండ్రోజుల్లో అది వాయుగుండంగా బలపడుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.అల్పపీడన ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. అల్పపీడనం క్రమంగా తుఫానుగా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.23వ తేదీన ఏర్పడే అల్పపీడనం తుఫానుగా రూపాంతరం చెందిన తర్వాత వచ్చే వారం 27వ తేదీ నాటికి తమిళనాడు, ఏపీలలో తీరం దాటుతుందని ఐఎండి అంచనా వేస్తోంది. అల్పపీడనం నేపథ్యంలో కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలలో వర్షాలు కురుస్తాయని, వరికోతలు, వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.సుమత్రా తీరంలో ఈక్వటోరియల్ హిందూ మహాసముద్రం మరియు దక్షిణ అండమాన్ సముద్రం పై ఉపరితల ఆవర్తనం ఏర్పడింది.దీని ప్రభావంతో నవంబర్ 23న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఆ తర్వాత, ఇది పశ్చిమ-వాయువ్య దిశగా పయనించి, తదుపరి 2 రోజుల్లో దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య భాగాలపై వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ తెలిపింది.దీని ప్రభావంతో మంగళ, బుధవారాల్లో (నవంబర్ 26,27తేదీలలో) కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు, రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని హెచ్చరించింది.వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రైతులు పంట పొలాల్లో నిలిచిన అదనపు నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలి. పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలలో ఉంచాలని, ఉద్యానవన పంట మొక్కలు/చెట్లు పడిపోకుండా సపోర్టు అందించాలి.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.మరోవైపు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. అన్ని జిల్లాల కలెక్టర్లు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా సూచించారు. ఖరీఫ్ పంట కోతల సమయం కావడంతో ధాన్యం తడిచిపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. భారీ వర్షాలకు నాలుగైదు రోజులు సమయం ఉండటంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.

# వైఎస్ షర్మిల : ప్రభాస్‌తో నా సంబంధం ఉందని వైసీపీ..!!

మొదటి పేజి తరువాయి





ఆదానీ మీద కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆమె మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తన సైతాన్ సైన్యంతో కలిసి ప్రభాస్ తో ఆమెకు సంబంధం ఉందని ప్రచారం చేయించారని ఆరోపించారు."నా మీద బాలకృష్ణ ఇంటి నుంచి తప్పుడు ప్రచారం జరిగినట్లు చెప్పి, జగన్ నాకు ఒక్క ఎంటర్‌టైన్‌మెంట్ వీడియో చూపించారు.మీకు ఈ విషయం తెలుసుగా,మీరు ఐదేళ్లు సీఎంగా ఉన్నప్పుడు అప్పుడు గాడిదలు కాశారా? విచారణ ఎందుకు చేయలేదు? ప్రభాస్‌తో నా సంబంధం ఉందని వైసీపీ సోషల్ మీడియా ప్రచారం చేయలేదా? మా పిల్లల మీద ఒట్టు వేసి చెబుతున్న ప్రభాస్ ఎవరో నాకు తెలియదు. ఆయనను నేను ఎప్పుడూ చూడలేదు. జగన్ ఏయ్ ఈ ప్రచారం చేయించారు. నా వీడియో చూపించి ఆయన సానుభూతి పొందాలని అనుకున్నారు. జగన్ తన స్వార్థం కోసం అమ్మపై కేసు పెడతారు, నాన్న పేరు సీబీఐ చార్జ్ షీట్ లో పెడతారు, మళ్లి తనపై దుష్ప్రచారం చేయించుకుంటారు" అని వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."జగన్ బాటలో ఏపీ సీఎం చంద్రబాబు నడవకూడదు. ఇక నుంచి ఏపీ నుండి అదానీకి ప్రాజెక్టులు ఇవ్వొద్దు. మోదీ మరియు అదానీ వేర్వేరు కాదు. మోదీ అదానీకి రక్షణ కల్పిస్తున్నారు. అదానీ మోదీకి డబ్బులు ఇస్తున్నారు. సెబీ చీఫ్ కూడా అదానీ చేతిలో ఉన్నారు. అదానీపై అమెరికాలో కేసు నమోదవడం జరిగింది, కానీ భారతదేశంలో అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీన్ని చూసి, మోదీ మరియు అదానీ మధ్య ఉన్న బంధం అర్థం అవుతుంది. పదేళ్లలో అదానీ అందనంత ఎత్తుకు ఎదిగాడు. ఇంత డబ్బులు సంపాదించడం ఎలా సాధ్యమో? అదానీ వ్యవహారం మోదీకి మరియు దేశానికి అవమానం.కాంగ్రెస్ అడిగే ఒక్క ప్రశ్నకి అయినా మోదీ సమాధానం చెప్పాలి. మోదీ అదానీని అమెరికాకు అప్పగిస్తారా? మోదీ అండతోనే దేశంలో ఇంత అవినీతి జరుగుతోంది. జస్టిస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూఎస్‌ఏ గౌతమ్ అదానీపై అభియోగాలు వేసింది. అదానీ టీం దేశంలో కొంతమంది సీఎంలకు లంచాలు ఇచ్చింది. ఇందులో ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కూడా ఉన్నారు. ఆగస్టు 2021లో జగన్ కు ముడుపులు అందినట్టు తెలుస్తోంది. పవర్ సప్లైలో అదానీ జగన్ను కలిసినప్పుడు, "మీకు కావాల్సినది అందిస్తామంటూ" ప్రామిస్ చేశారు" అని వైఎస్ షర్మిల గుర్తుచేశారు."అదానీతో జగన్ కి కొన్ని కీలక విషయాల్లో డిస్కస్ జరిగాయని తెలుస్తోంది. జగన్ మోదీకి దత్త పుత్రుడే. ఆయన మీద విచారణ చేయిస్తారా? అదానీపై జేపీసీ వేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అదానీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని కోరుతున్నాను. ఒక సహచరిగా రేవంత్ కు విజ్ఞప్తి చేస్తున్నాను%ొ% అదానీతో బిజినెస్ చేయొద్దు. నేను జగన్మోహన్ రెడ్డినీ ఎత్తి చూపకపోతే, నా ఆస్తి నాకు ఇస్తానంటున్నారు. కానీ నేను మాట్లాడకుండా ఉండలేను. నేను ఏపీ కాంగ్రెస్ పార్టీ చీఫ్%ొ% ఇలాంటివి నేను మాట్లాడకుండా ఉంటే ఎలా?" అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు.

# అదానీ : విస్తరణ వెనుక మతలబు

మొదటి పేజి తరువాయి



లావాదేవీల్లో పారదర్శకత తరచూ ప్రశ్నార్థకమౌతూనే ఉంది. ఇప్పుడే కాదు గతంలోనూ అదానీ అవినీతి వ్యవహారాలపై పలు ఆరోపణలు వచ్చాయి. అమెరికాకు చెందిన హిడెన్ బర్గ్ అనే పరిశోధనా సంస్థ గతంలో పలు మార్లు అదానీ వ్యాపార సామ్రాజ్యం అతి వేగంగా విస్తరించడం వెనుక మనీలాండరింగ్, సెక్యూరిటీల ఫోర్జరీ వంటి నేరాలు ఉన్నాయని ఆరోపిస్తూ నివేదికలు వెలువరించింది. తన నివేదికలకు ఆధారంగా స్విట్జర్ ల్యాండ్ విచారణ నిగ్గు తేల్చిన అంశాలను ప్రస్తావించింది. స్విట్జర్ ల్యాండ్ ఆ దేశంలో అదానీ గ్రూపునకు చెందిన పలు బ్యాంక్ అక్కౌంట్లను సీజ్ చేసిందని పేర్కొంది. అలా స్విట్జర్ ల్యాండ్ లో సీజ్ అయిన అదానీ అక్కౌంట్లలో 2600 కోట్ల రూపాయలు ఉన్నాయని హిడెన్ బర్గ్ గతంలో పేర్కొంది. అందుకు ఆధారంగా అక్కడి అంటే స్విట్జన్ ల్యాండ్ క్రిమినల్ కోర్డు రికార్డుల నుంచి సేకరించిన సమాచారాన్ని పేర్కొంది. అంతే కాకుండా వర్జిన్ ఐలాండ్స్, మారిషస్, బెర్ముడాలో కూడా అదాని అనుబంధ సంస్థ పెట్టుబడులు ఉన్నాయనీ, అవన్నీ కూడా మనీల్యాండరింగ్, సెక్యూరిటీల ఫోర్జరీల ద్వారా జమ చేసినవేనని ఆరోపించింది. అయితే సహజంగానే అదానీ గ్రూపు ఆ ఆరోపణలను ఖండించింది. అయితే అప్పట్లో హిడెన్ బర్గ్ నివేదిక వెలువడిన తరువాత మార్కెట్ లో అదానీ షేర్ల విలువ భారీగా పతనమైంది. అప్పట్లోనే.. అంటే హిడెన్ బర్గ్ నివేదిక వెలువడడానికి ముందు వరకూ ప్రపంచ కుబేరుల జాబితాలో నాలుగో స్థానంలో ఉన్న అదాని, ఆ నివేదిక వెలువడిన స్వల్ప వ్యవధిలోనే 26వ స్థానానికి పడిపోయారు. అలాగే అదానీ గ్రూప్ షేర్ల విలువ కూడా భారీగా పతనమైంది. నివేదిక వెలువడిన నెల రోజుల వ్యవధిలో అదానీ సంపద 11లక్షల కోట్లకు పైగా ఆవిరైంది. అప్పట్లో అదానీపై హిడెన్ బర్గ్ అక్కౌంటింగ్ ఫ్రాడ్, షేర్ల విలువ కృత్రిమంగా పెంచడం, మనీ ల్యాండరింగ్, అవినీతి వంటి ఆరోపణలు చేసింది. ఇప్పుడు అమెరికాలో అదానీపై నమోదైన కేసులో కూడా ఇవే అంశాలు ఉన్నాయి. లాభాల కోసం ఒప్పందాలు చేసుకోవడానికి ముడుపులు చెల్లించారనీ, చెల్లించడానికి అంగీకారం తెలిపారన్న అభియోగాలపై అమెరికాలో అదానీపై కేసు నమోదైంది. సహజంగానే ఇప్పుడు కూడా అదానీ గ్రూప్ ఆ ఆరోపణలను ఖండించింది. అభియోగాలు, ఖండనల సంగతి ఎలా ఉన్నా.. ఒకే వ్యాపారిపై తరచుగా అవినీతి ఆరోపణలు రావడాన్ని బట్టి అదానీ వ్యాపార సామ్రాజ్యం విస్తరణ వెనుక మతలబు ఉందన్న భావనే సర్వత్రా వ్యక్తం అవుతుందనడంలో సందేహం లేదు. ఎందుకంటే నిప్పు లేనిదే పొగరాదు. ఎంత మంది, ఎన్ని శక్తులు అండగా, దండగా నిలబడినా నిజం నికలకడ మీద తేలక తప్పదు.

# క్యా సీన్ హై.. 'షేక్' హ్యాండ్‌తో "షాక్"...!!

మొదటి పేజి తరువాయి





మరొకరేమో వైసీపీలో కీలక నేతగా వ్యవహరిస్తున్నారు. వీరిద్దరూ ఎదురెదురుగా కరచాలనం చేసుకోవడం ఇప్పుడు సంచలనంగా మారింది. రాజకీయాలలో ఏదైనా సాధ్యమేనంటున్నారు వీరిద్దరి కరచాలనాన్ని దగ్గర నుండి చూసిన పార్టీల నాయకులు. అదే కారణమని కూడా గుసగుస లాడుకున్నారు.ఏపీ అసెంబ్లీ వద్ద శుక్రవారం పీఏసీ ఎన్నికలు జరుగు తున్నాయి. ఈ ఎన్నికలను టీడీపీ కూటమి ప్రభుత్వం, వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకోగా ఎన్నిక అని వార్యమైంది. ఈ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు సభ్యులు అసెంబ్లీ వద్దకు రాగా, అసెంబ్లీ వద్ద సందడి సందడిగా మారింది.ఈ నేపథ్యంలో జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ఓటు హక్కును విని యోగించు కున్నందుకు అసెంబ్లీ వద్దకు చేరుకున్నారు. అదే సమయానికి అసెంబ్లీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ బయటకు వస్తుండగా, ఇక్కడే ఆశ్చర్యకర సంఘటన చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణను చూసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందుగా అక్కడ ఆగి ఉన్న క్రమంలో, బొత్స సత్యనారాయణ ఏకంగా వెళ్లి పవన్ కళ్యాణ్ తో చేతులు కలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు చిరునవ్వులు చిందించి కొద్ది క్షణాలు మాట్లాడుకున్నారు.అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులు ఈ దృశ్యాన్ని చిత్రీకరించగా, ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బొత్స ను పవన్ ఆప్యాయంగా పలకరించడం, అదే రీతిలో బొత్స కూడా పలకరించడంతో.. రాజకీయాలలో ఎప్పుడైనా ఏదైనా జరగవచ్చు అంటూ అక్కడ నేతలు చర్చించుకున్నారు.కూటమి వర్సెస్ వైసీపీ మధ్య శాసనమండలి వేదికగా వాడి వేడిగా చర్చలు సాగుతున్న నేపథ్యంలో, వీరి పలకరింపులు అక్కడి నేతలను ఆశ్చర్యపరిచాయి. ఇటీవల పంచాయతీరాజ్ చట్టంలో మార్పులు చేస్తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శాసనమండలిలో బిల్లును ప్రవేశపెట్టగా, బొత్స సత్యనారాయణ తమ మద్దతు ప్రకటించారు. అందుకే వీరి కరచాలనం అంటూ అక్కడ ప్రచారం సాగింది. కాగా రాజకీయ విమర్శలు వేరు, వ్యక్తిగత ఆప్యాయతలు వేరుగా ఉంటాయన్న రీతిలో వీరి కరచాలనం వీడియో వైరల్ గా మారింది.

## భారీ ఎన్‌కౌంటర్.. 10 మంది మావోయిస్టులు మృతి

మొదటి పేజి తరువాయి



మూడు ఆటోమేటిక్ ఆయుధాలతో సహా అనేక ఆయుధాలను కూడా సైనికులు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.కాగా, ప్రస్తుతం ఆ ప్రాంతంలో మావోల కోసం వేట కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. అయితే, మృతుల సంఖ్య, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను ఆయన వెల్లడించలేదు. ఇంకా అక్కడ కాల్పులు జరుగుతూనే ఉన్నాయని వార్తా సంస్థ పీటీఐ పేర్కొంది.ఇక, ఒరిస్సా మీదుగా ఛత్తీస్‌గఢ్‌లోకి నక్సలైట్లు ప్రవేశించినట్లు నిన్న సమాచారం అందడంతో భద్రతాబలగాలు చుట్టుముట్టాయి. దీంతో భద్రతా బలగాలను చూసి నక్సల్స్ వారిపై కాల్పులు జరిపారు. ఈ క్రమంలోనే భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఇప్పటివరకు 10 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనాస్థలంలో మూడు ఆటోమేటిక్ రైఫిల్స్ సహా పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో మావోయిస్టుల అగ్రనాయకులు ఉన్నట్లు తెలుస్తోంది.

## ఢిల్లీలోని 113 ప్రవేశ మార్గాల వద్ద నిఘా ఉండాల్సిందే : సుప్రీంకోర్టు

మొదటి పేజి తరువాయి



మోహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని కట్టడి చేయాలంటే 113 ప్రవేశ మార్గాల వద్ద నిఘా తప్పనిసరిగా ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. "113 మార్గాల్లో దాదాపు 100 ఎంట్రీ పాయింట్లు మానవరహితంగా ఉన్నాయి. ట్రక్కుల ప్రవేశాన్ని తనిఖీ చేయడానికి ఎవరూ లేరు.ఢిల్లీ ప్రభుత్వం, పోలీసులు వెంటనే అన్ని ఎంట్రీ పాయింట్ల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలి" అని ఆదేశించింది.అదేవిధంగా జీఆర్‌ప్–4 ఆంక్షలు సడలించాలా? వద్దా? అన్న విషయంపై వచ్చే వారం సమీక్షిస్తామని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్లతో కూడిన సుప్రీం ధర్మాసనం తెలిపింది. 13 ఎంట్రీ పాయింట్ల వద్ద రికార్డయిన సీసీటీవీ మెటీరియల్ ను అందజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వాటి పర్యవేక్షణను తనిఖీ చేయాలని బార్ సభ్యులను కోరింది. ఆ నివేదికను బట్టి గ్రాప్ 4 ఆంక్షలపై నిర్ణయం తీసుకుంటామంది.

# అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జనం రిపోర్టర్ నవంబర్ 23: మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై 'ఎక్స్' వేదికగా ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. "అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయి. కలిసికట్టుగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించగలం. చరిత్రాత్మక విజయాన్ని అందించిన మహారాష్ట్ర ఓటర్లు ముఖ్యంగా మహిళలు, యువతకు ధన్యవాదాలు. మహారాష్ట్ర అభ్యున్నతికి 'మహాయుతి' కృషి చేస్తుందని ప్రజలకు హామీ ఇస్తున్నా" అని మోదీ ట్వీట్ చేశారు.

## వాహనాలకు ఖచ్చితమైన పత్రాలుండాలి

హనుమంతునిపాడు ఎస్ఐ కే. మాధవరావు



(హనుమంతునిపాడు నవంబర్ 23 జనంరిపోర్టర్ ): తప్రతి ఒక్క వాహనానికి ఖచ్చితమైన పత్రాలు మరియు వాహనదారుడుకు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని హనుమంతునిపాడు ఎస్ఐ కే. మాధవరావు అన్నారు. అలాలేని యడల వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని హనుమంతునిపాడులో పలు ద్విచక్ర వాహనాలను తనిఖీచేశారు. వాహనపత్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిభందనలు తప్పకుండ పాటించలన్నారు. ఈ కార్యక్రమంలో పాలిస్ సిబ్బంది పాల్గొన్నారు

## రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభలకు ఎమ్మెల్యే, రాజ్ ఠాకూర్ ను, మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ను, ఆహ్వానించిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం.....



రామగుండం /నవంబర్ 23(జనం రిపోర్టర్): భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశ ప్రజలకు అంకితం చేసి 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం నియోజకవర్గంలో డిసెంబర్ 26 నుండి, బాబాసాహెబ్ అంబేద్కర్ పరమపదించిన డిసెంబర్ 6 వరకు 10 రోజులపాటు వివిధ కార్యక్రమాలను చేపడుతుంది. ఇందులో భాగంగా శనివారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని, మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ని తిలక్ నగర్ లోని తన నివాసంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమాలకు ఆహ్వానించారు. అదేవిధంగా గోదావరిఖని ఏసిపి మడత రమేష్, గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, టూ టౌన్ సిఐ ప్రసాదరావు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండల ని కూడా ఆహ్వానించడం జరిగింది. భారతదేశానికి దిశా నిర్దేశం చూపించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ దిక్సూచి అయిందని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వెల్లడించారు. మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజైనా నవంబర్ 26న. భారత రాజ్యాంగ ఆమోదం ఆత్మగౌరవ కార్నర్ సభలను నిర్వహిస్తున్నామని, ఈ కార్నర్ మీటింగ్ లకు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మాంత్రి కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్, జిల్లా కో కన్వీనర్ దుబాసి బొందయ్య, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కో కన్వీనర్ పంజా అశోక్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి నవాబ్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వమే బాధ్యత వహించాలి

జీడిపిక్కల ఫ్యాక్టరీని తెరిపించాలి. సిఐటియు

మండల కార్యదర్శి ఈశ్వరరావు




ఏలేశ్వరం, నవంబర్ 23, జనం రిపోర్టర్: ఈనెల 16వ తేదీన అర్ధాంతరంగా మూసివేసిన ఏలేశ్వరం మండలం చిన్నింపేట జీడి పిక్కల ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని సిఐటియు మండల కార్యదర్శి రంగల ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మూతపడ్డ ఫ్యాక్టరీ ఎదుట గత 8 రోజులుగా ధర్నాలు నిర్వహిస్తున్న కార్మికులను కలిసి ఈశ్వరరావు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 409 మంది కార్మికులు పనిచేస్తున్న జీడిపిక్కలు ఫ్యాక్టరీని యాజమాన్యం అర్ధాంతరంగా మూసివేయటంతొ కార్మికులు ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ప్రతి కార్మికునికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున ఫ్యాక్టరీలు తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తామని చెబుతుండగా ఫ్యాక్టరీని మూసేసి 24 గ్రామాలకు చెందిన కార్మికుల పొట్ట కొట్టడం ఎంతవరకు సబబు ప్రశ్నించారు. ప్రభుత్వం యాజమాన్యంతో చర్చించి వెంటనే ఫ్యాక్టరీ తెరిపించాలని, లేని పక్షంలో ఫ్యాక్టరీని ప్రభుత్వ స్వాధీనం చేసుకుని కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు అనిశెట్టి వీరబాబు, వి రాజేష్, గంగరాజు, చక్రధర్, దుర్గాప్రసాద్, వి వీరబాబు, ఎస్ జయలక్ష్మి, వై శివవరలక్ష్మి, కె కృష్ణవేణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు ఉన్నారు.

## మహారాష్ట్రలో మహాయుతివిజయం దిశగా సాగుతుండడంతో బీజేపీ నాయకులు సంబరాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **/నవంబర్ 23(జనం రిపోర్టర్):** మహారాష్ట్రలో మహాయుతి కూటమి భారీ విజయం దిశగా సాగుతుండడంతో బీజేపీ నాయకులు సంబరాలు చేసుకు న్నారు. శనివారం నగరంలోని నిఖిల్ సాయి చౌరస్తా వద్ద టపాసులు కాల్చారు. అనంతరం స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ.. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. ఇవే హామీలను మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటని పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రజలు మోసపూరిత హామీలను నమ్మలేదన్నారు. ప్రధాని మోదీ దేశానికి చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని గెలిపించారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, రాష్ట్ర నాయకులు పల్లె గంగారెడ్డి, నగర పాలక సంస్థ బీజేపీ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, నేతలు గద్దె భూమన్న, కార్పొరేటర్లు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## కూలీ రేట్లు పెంచాలని అడిగితే హమాలీ కార్మికుల పై పోలీసు కేసులు పెడతారా..!

**పోలీసు కేసులకు బయపడెది లేదు, కూలీ రేట్లు పెంచెవరకు హమాలీ లకు అండగా ఉంటాం....**

**డి.హెచ్.పి.ఎస్ జిల్లా కన్వీనర్ మద్దెల దినెష్....**



రామగుండం **/నవంబర్ 23(జనం రిపోర్టర్):** గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో హమాలీ కార్మికుల కు కూలీ రేట్లు పెంచాలని అడిగితే పెంచకుండా హెూల్ సేల్ వ్యాపారులు హమాలీ కార్మికులను దొంగలు గా చిత్రీకరిస్తూ, పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడం, వారిని బూతులు తిట్టడం ఏం సంస్కృతి అని, హమాలీ కార్మికుల పై చేసిన ఫిర్యాదు వెనక్కి తీసుకొని వారికి కూలీ రేట్లు పెంచాలని సిపిఐ అనుబంధ సంస్థ ఐన దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినెష్ డిమాండ్ చేశారు. శనివారం గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో హమాలీ వర్కర్స్ చేస్తున్న ఆందోళనకు ఆయన మద్దతు తెలుపుతూ, హెూల్ సేల్ వ్యాపారుల కార్మిక వ్యతిరేక విధానాలపై ప్లే కార్డులతో నిరసన తెలిపారు. అనంతరం దళిత హక్కుల పోరాట సమితి నగర కార్యదర్శి ఎర్రల రాజయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ తో కలిసి ఆయన మాట్లాడుతూ... గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీ కార్మికులు 2019 జూన్ నెలలో కూలీ రేట్లు పెంచారని, దాని అగ్రిమెంట్ పూర్తయిందని, కూలీ రేట్లు పెంచాలని కోరుతూ హెూల్ సేల్ వ్యాపారుల కు, లేబర్ అధికారులకు, పోలీస్ అధికారులకు గత కొన్ని నెలల క్రితం వినతి పత్రాలు ఇచ్చినప్పటికీని హెూల్ సేల్ వ్యాపారులు హమాలీ వర్కర్స్ తో చర్చలు జరిపి కూలీ రేట్లు పెంచాల్సి ఉండగా, కూలీ రేట్లు పెంచకుండా హమాలీ లను దొంగలు గా చిత్రీకరిస్తూ, పోలీసు స్టేషన్ లో హెూల్ సేల్ వ్యాపారులు ఫిర్యాదు చేయడం ఏం సంస్కృతి అని ఆయన మండిపడ్డారు. గత కొన్ని రోజులుగా కూలీ రేట్లు పెంచాలని శాంతి యుతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడితె వారిని పట్టించుకోకుండా, నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. హమాలీ వర్కర్స్ రెక్కాడితే డొక్కడితె, చాలిచాలని కూలి రేట్లు వల్ల తమ కుటుంబాలను పోషించుకోవడం అనేక అవస్తలు పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా హెూల్ సేల్ వ్యాపారులు స్పందించి, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులతో చర్చలు జరిపి కూలీ రేట్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి, దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, సతీష్, జాని మియా తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి

సైబర్ నేరాలపై అవగాహనకలిగి ఉండాలి

హనుమాంతునిపాడు ఎస్ఐ కే. మాధవరావు



(హనుమంతునిపాడు నవంబర్ 23 జనంరిపోర్టర్ ): యువత మత్తు పదార్ధాలకు దూరంగాఉండాలని హనుమంతునిపాడు ఎస్ఐ కే. మాధవరావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలయందు విద్యార్థిని, విద్యార్థులకు పలు అంశములపై అవగాహనకలిపించారు. ఈ సందర్బంగా విద్యార్థిని, విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు సెల్ ఫోన్ లలో ఎక్కువయ్యాయని వాటికీ దూరంగా ఉండాలని సూచించారు. మనము తెలుసుకోవడంమే కాకుండ మన ఫ్రెండ్స్ మరియు కుటుంబ సభ్యులకు తెలియచేయాలనీ కోరారు. పాఠశాల విద్య అనంతరం కళాశాల విద్య మొదలవుతుందని అక్కడ జరిగే ఇవిటీజింగ్ ను విద్యార్థునులు మనోధైర్యంతో ఎదుర్కోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మహారాష్ట్ర మహాయుతిదే - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **/నవంబర్ 23(జనం రిపోర్టర్):** మహారాష్ట్రలో కాంగ్రెస్ కి పట్టిన గతె తెలంగాణలో కూడా పడుతుంది. మహారాష్ట్ర రిజల్ట్స్ తో ముఖ్యమంత్రి రేవంత్ కు కుర్చీ భయం పట్టుకుంది, మహారాష్ట్ర ప్రభావం తెలంగాణ పై ఉంటుందన్న - ఎమ్మెల్యే ధన్ పాల్ ఇందూర్ నగరం : భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిఖిల్ సాయి చౌరస్తా లో మహారాష్ట్ర ఫలితాల పై విజయోత్సవ సంబురాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ,జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి పాల్గొన్నారు, అనంతరం కార్యకర్తలతో కలిసి మిఠాయి పంచుకొని, టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు కాంగ్రెస్ గ్యారంటీల మోసానికి మరాఠ ప్రజలు తగిన బుద్ది చెప్పారని అన్నారు, మోదీ గారి నాయకత్వంలో బిజెపితోనే అభివృద్ధి సాధ్యం అని మరాఠ ప్రజలు మరోసారి డబుల్ ఇంజన్ సర్కార్ ను కోరుకున్నారని హర్షం వ్యక్తం చేసారు, ఈ సందర్బంగా మహారాష్ట్ర ఓటరు మహాశయులందరికీ పేరు, పేరున ధన్యవాదములు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్ రద్దు చేస్తుందన్న అబద్దపు ప్రచారం చేసి కుట్ర చేసిన కాంగ్రెస్ కు అసెంబ్లీ ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు తగిన బుద్ది చెప్పారన్నారు, దీన్ని ఈవీఎంల గోల్ మాల్ జరిగిందని కాంగ్రెస్ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణ నుండి ముఖ్యమంత్రి రేవంత్ ప్రచారానికి పోయి ఇజ్జత్ తీసుకున్నాడని అన్నారు, రేవంత్ తిరిగిన ఒక్క స్థానంలో కూడా కాంగ్రెస్ కూటమి గెలవలేదని ఏద్దేవా చేసారు, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఖచ్చితంగా తెలంగాణపై కూడా ప్రభావం చూపుతాయి అన్నారు. రేవంత్ కు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలతో కుర్చీ భయం పట్టుకుందని అన్నారు, తెలంగాణ మంత్రులందరు ఆలోచనలో పడ్డారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు, హామీలు అమలు చేయకపోతే వచ్చే స్థానిక, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను బొంద పెట్టడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డొంకడ విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు




పొదిలి **/నవంబర్ 23(జనం రిపోర్టర్):** విజయవాడ వాస్తవ్యులు డొంకాడ శ్రీనివాస రావు సుశీల గార్ల కుమారుని పుట్టిన రోజు శ్షుకాంక్షలు సందర్భంగా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులోని చిన్నపిల్లల మధ్యలో కేకు చేపించి బాబుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం నిరుపేదలు అందరికీ మంచి భోజనం పెట్టడం జరిగింది భోజనం అందుకున్న నిరుపేదలు విజయకుమార్ బాబు ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారి కుటుంబం చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా దీవించడం జరిగింది ఈ కార్యక్రమంలో నరసింహారావు, ఆంజనేయులు, బ్రహ్మ రెడ్డి, ఖాజావలి, రాధా తదితరులు పాల్గొన్నారు

## చింతలపూడి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించండి ఎమ్మెల్యే సొంగర్ రోషన్ కుమార్




చింతలపూడి**/నవంబర్ 23(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ విస్తీర్ణం పరంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా పెద్ద నియోజకవర్గం. ఇక్కడ సమస్యలు కూడా చాలా ఎక్కువగా ఉంటాయి. నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం అయి అభివృద్ధి పథంలో ప్రయాణం చేయాలంటే ముఖ్యమంత్రి సహాయ సహకారాలు తప్పనిసరిగా ఉండాలి. ఈ నిజాన్ని గ్రహించిన శాసనసభ్యుల సొంగ రోషన్ కుమార్ నియోజకవర్గంలోని సమస్యలను తయారు చేసుకొని అసెంబ్లీ సమావేశాల అనంతరం ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్ళటం చాలా సంతోషకరం. రాబోయే రోజుల్లో స్పెషల్ ప్యాకేజీ తో చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆశిస్తూ శాసనసభ్యులు రోషన్ కుమార్ కి అభినందనలు ధన్యవాదాలు కృతజ్ఞతలు

## మోడీ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న జరిగే నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయండి.....

ఐఎఫ్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బి అశోక్....




రామగుండం/**నవంబర్ 23(జనం రిపోర్టర్):** నరేంద్ర మోడీ సర్కార్, కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న. దేశవ్యాప్తంగా జరిగే నిరసన ప్రదర్శనల్లో భాగంగా పెద్దపల్లి లో జరిగే నిరసన ప్రదర్శన లో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ.. ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో 8వ. కాలనీ యూనియన్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బి అశోక్. మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పరిపాలన ఎన్నికల వాగ్దానాలు విస్మరించి, అన్నదాత రైతన్నకు, సంపద సృష్టికర్త కార్మిక వర్గానికి మరణ శాసనం లిఖించాడని అన్నారు. ఉపాధి భద్రత అంటూ ప్రగల్బాలు పలికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలని బహిరంగంగా అమ్మేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు, బడా పారిశ్రామికవేత్తల ముసుగులో ప్రజా సంపదను కొల్లగొడుతున్న వారికి మోడీ అండగా నిలుస్తున్నారని, ఈ తొమ్మిది సంవత్సరాల్లో బిజెపి 13 లక్షల 86 వేల రూపాయలు పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ ప్రకటించి, కార్మికుల కనీస వేతనం అమలు చేయకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు,దేశ సంపద లో 40 శాతం సంపద ఒక్క శాతం మంది చేతిలో కేంద్రీకృతమై ఉందని ఆయన తెలిపారు. ప్రజలపై పన్నుల భారం, కార్పొరేట్లకు భారీ నజరాణాలు ప్రకటించి, కార్మిక , కర్షకులకు కన్నీళ్లు మిగిల్చిన మోడీని చరిత్ర క్షమించదని అన్నారు, ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో భారత దేశ పరిస్థితి ఆకలిలో107, పర్యావరణంలో 180 స్థానంలో ఉండడానికి మోడీ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను, వ్యవసాయ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను మోడీ సర్కార్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, సంక్షేమ పథకాలకు నిధుల కోత విధిస్తూ, ప్రజల్ని సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తూ, మత భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని, కార్మిక వర్గం ఐక్యంగా మోడీ కుట్రలను ఓడించాలని, 2024 నవంబర్ 26న. జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో రైతు-కూలీలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఐఎఫ్టీయు నాయకులు డీ బుచ్చమ్మ, శారద, బండ పద్మ,ములకల లింగయ్య, పిడుగురాళ్ల లింగయ్య, మేరీ ,గుడిసెల స్వామి, ఈ ప్రకాష్, వి రాజనర్స్,రజిత, లక్ష్మి, కే నారాయణ, వి ఈశ్వరమ్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చీరాల ఎం.ఎల్.ఏ. ని కలిసిన కాలేషా



పొదిలి **/నవంబర్ 23(జనం రిపోర్టర్):** చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారిని క్యాంపు కార్యాలయంలో కలిసి చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సంవత్సర కాలంగా ఎముకల, కీళ్ల నిపుణులు లేకపోవటంతో దివ్యాంగులతో పాటు సాధారణ ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వినతి పత్రం అందజేసిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా గారు..

వివరాలలోకి వెళితే...

బాపట్ల జిల్లా చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సంవత్సరకాలంగా ఎముకల మరియు కీళ్ల నిపుణుల వైద్యుడు లేకపోవడంతో దివ్యాంగులతో పాటు సాధారణ ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు చీరాల ప్రభుత్వ వైద్యశాల చుట్టుపక్కల ఉన్న పలు నియోజకవర్గాలలోని ప్రజలతో పాటు దివ్యాంగులు కూడా ఎంతోమంది వచ్చి వైద్య సేవలు పొందుతున్న కాక మరీ ముఖ్యంగా దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ పొందటానికి ఎక్కువ మంది వస్తుంటారు అయితే ఇది గతం. ప్రస్తుతం మాత్రం సంవత్సర కాలంగా దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు పలుమార్లు ఉన్నతాధికారులకు తెలియజేసిన వారు వైద్యుడిని నియమించాలని ఆదేశాలు ఇచ్చినా బాపట్ల డి. సి. హెచ్. ఎస్. శేషుబాబు మరియు చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపర్డెంట్ సుభాషిని గారు నిర్లక్ష్య పూర్వకంగా వ్యవహరిస్తూ సాధారణ ప్రజలతో పాటు దివ్యాంగులను కూడా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని దానిలో ఎటువంటి సందేహం లేదు ఈ విషయాలన్నింటిని చీరాల శాసనసభ్యులు శ్రీ. మద్దులూరి మాల కొండయ్య గారి దృష్టికి తీసుకురావటం జరిగింది స్పందించిన శాసనసభ్యులు వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి వైద్యుడిని నియమించే విధంగా చర్యలు తీసుకుంటారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా దివ్యాంగ నాయకులు గురవయ్య, జి. దుర్గారావు, సురేష్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## సైబర్ నేరాలు అరికట్టడంలో యువత కీలక పాత్ర పోషించాలి




(కనిగిరి నవంబర్ 23 జనంరి పోర్టర్ ): సైబర్ నేరాలు అరికట్టడంలో యువత కీలక పాత్ర పోషించాలని కనిగిరి ఎస్ఐ టి.శ్రీరామ్ అన్నారు. శనివారం స్థానిక ఎంఎస్ఎం ఇంటర్ మీడియట్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళు సెల్ ఫోన్ మరియు ఇంటర్ నెట్ సహాయంతో మనల్ని అనేక ఆకర్షనియా మెస్సేజ్ లతో మోజు చూపించి మన బ్యాంక్ అకౌంట్ నుండి వేలకు వేలు డబ్బులు మాయం చేస్తారని వారికీ వివరించారు. ఆ మోసం ఎలా జరుగుతుందో విద్యార్థిని, విద్యార్థులకు ప్రాక్టికల్ రూపంలో అవగాహనకలిపించారు. అలాగే వాహనాలు కలిగిఉన్న యువకులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# విల్సన్ మృతి దళిత ఉద్యమానికి తీరనిలోటు



టీ నర్సాపురం/నవంబర్ 23(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా టీ. నర్సాపురం గ్రామానికి చెందిన దళిత ఉద్యమకారుడు ప్రముఖ అంబేద్కరిస్ట్, సామాజిక కార్యకర్త దూబా విల్సన్ (45)అకాల మృతి దళిత ఉద్యమానికి తీరని లోటని సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా అన్నారు. చిన్న వయసులోనే తమ సామాజిక కార్యక్రమాలతో టి నర్సాపురం ప్రాంతంలో గుర్తింపు పొందిన విల్సన్ అకాల మృతి తను ఎంతగానో కలచివేసింది అన్నారు ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# యాంటీ బయోటెక్స్ తోలి పొంచిఉన్న తీవ్ర ప్రమాదం




రేపల్లె నవంబర్ 23 జనం రిపోర్టర్: మండల పరిధిలోని నిజాంపట్నం షాదీ ఖానా యందు ఏర్పాటుచేసిన యాంటీ మైక్రో బియల్ రేసిస్టెన్సీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజాంపట్నం మండల ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల వెంకట హరినాథ్ బాబు విచ్చేశారు వారు. జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ తెలిసి తెలియకుండా ఆక్వా రంగంలో మనం చేస్తున్నటువంటి చిన్న చిన్న పొరపాట్లు వల్ల మత్స్య సంపదకే కాకుండా మనం సాగు చేస్తున్నటువంటి చెరువులు రొయ్యలు వాటితో పాటు మనుషులుగా మనకు వ్యవసాయ రంగానికి కూడా ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలియజేశారు. తెలిసి తేలేయకుండా చేసే ఈ పొరపాట్లుతో యాంటీబయాటిక్ ను విచ్చలవిడిగా వినియోగిస్తే ఆక్వాకల్చర్కు మరియు మానవాళికి తీవ్ర ప్రమాదం పొంచి ఉందని నాక్సా స్టేట్ కోఆర్డినేటర్ జె .కిరణ్ ఎంపెడ అసిస్టెంట్ డైరెక్టర్ సిబాసిన్ మహంతి, ఏ ఎం ఆర్ సదస్సులో తెలియజేశారు. ఏ ఏం ఆర్ అవగాహన టెక్నికల్ క్లాసులు కు డాక్టర్ ఎం హేమ ప్రియ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఎం రాంప్రసాద్, సిఏఏ కన్సల్టెంట్ డాక్టర్ ఏ చంద్రశేఖర రావు, ఫిషరీస్ కొలీజ్ ప్రిన్సిపాల్ ఎఫ్ డి ఓ రవిచంద్రబాబు. తక్కెళ్ళమ్మ ఆక్వా సోల్జర్స్సొసైటీ ప్రెసిడెంట్ కె. వెంకటేశ్వరరావు, ఫిషర్ మెన్స్ కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ కన్నా భూశంకరరావు. ఎంపీటీసీ సభ్యులు నాజరుకాన్ ,బోట్ల యూనియన్ ప్రెసిడెంట్ ఎం. శ్రీనివాసరావు, మరియు నాక్సాఫీల్డ్ మేనేజర్లు చెన్ను నాగపుష్పారావు, కే రాంబాబు, పాల్గొన్నారు.

# కొండపల్లి గ్రామం లో అక్రమ మద్యం పట్టివేత



కుక్కునూరు/నవంబర్ 23(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఏలూరు మరియు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఏలూరు మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు జిల్లా వార్ల సంయుక్త ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీను బాబు ఆధ్వర్యంలో కుక్కునూరు మండలం కొండపల్లి గ్రామంలో 12 మద్యం సీసాలతో ఒక మహిళను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసినామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె శ్రీను బాబు తెలియజేశారు జంగారెడ్డిగూడెం జీలుగుమిల్లి కుక్కునూరు వేలేరుపాడు మండలాలలో బెల్లపు ఊటలు గాని సారా తయారీ కేంద్రాలు గాని మరియు సారాయి అమ్మకాలు జరుగుతున్న గాని అక్రమ మద్యం నిల్వలు ఉన్నా గాని ఎవరైనా మాకు సమాచారం అందించినట్లయితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె శ్రీను బాబు తెలియపరిచినారు ఈ దాడులలో ఎస్ఐలు జి వెంకటలక్ష్మి ఎస్ఎన్ఎస్ సుబ్రమణ్యం గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం

## హసన్పర్తి 66వ డివిజన్ పార్టీ కార్యాలయంలో స్వీట్ల పంపిణి విజయోత్సవ సంబరాలు



హసన్ పర్తి మండలం నవంబర్ 23 జనం రిపోర్టర్: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మకమైన విజయం సాధించినందుకు గాను హసన్పర్తి 66వ డివిజన్ లో పార్టీ కార్యకర్తలు నేతలతో కలిసి పార్టీ ఆఫీస్ వద్ద సంబరాలు చేసుకోవడం జరిగింది. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ముఖ్య అతిధి గా హాజర్కె మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి మోడీ అభివృద్ధి పనులు చూసి ప్రజలు భారతీయ జనతా పార్టీకి చారిత్రాత్మకమైన విజయాన్ని అందించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మారపెల్లి రాంచంద్ర రెడ్డి,మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి,భాజపా రైల్వే బోర్డ్ మెంబర్లు మేకల హరిశంకర్,దాసరి రాజు,డివిజన్ అధ్యక్షులు మారం తిరుపతి,హనుమకొండ జిల్లా ఒబిసి మోర్చ అధికార ప్రతినిది పెద్దమ్మ నాగరాజు,?డివిజన్ ప్రదాన కార్యదర్శి మట్టేడ సుమన్,డివిజన్ కార్యదర్శి దాట్ల సునీల్,నాయకులు చకిలం రాజేశ్వరరావు,పెద్దమ్మ శ్రీనివాస్,వెంగళ శ్రీనివాస్,శ్రీరామోజు వేణుచారి,శీలం భిక్షపతి,కుక్కల జ్ఞానేశ్వర్,కోయడ రాజు,నంద రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన కొంకల్లు చేపల చెరువు వేలం పాటు



గుడిబండ నవంబర్ 23 జనంరి పోర్టర్: మండలంలోని కొంకల్లు గ్రామం చెరువు వేలంపాట మండల విస్తీర్ణ అధికారి,సర్పంచ్ కవిత ఓబన్న కార్యదర్శి హరీష్ ల ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు.ఈవేలం పాటు దారుడులో గుడిబండ గ్రామానికి చెందిన ఈ. గోవిందరాజులు అత్యధిక వేలంపాట దారుడిగా రెండు లక్షల 15 వేల రూపాయలకు చెరువు లో చేపలు పెంపకానికి సొంతం చేసుకున్నాడు. ఈ క్రమంలో మండల విస్తీర్ణ అధికారి నాగరాజు నాయక్ మాట్లాడుతూ 2024-25 ఫసలి సంవత్సరానికి గాని వేలంపాట నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల్ ఎస్సీ సెల్ కార్యదర్శి శ్రీ రామప్ప తిప్పేస్వామి వైకాపా పార్టీ నాయకులు, కే శివకుమార్, రమేష్,మాలింగప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సుకై ఉచిత వైద్య శిబిరం...!

## ఎంఐఎం పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్...!

## శివరాం నగర్ కాలనిలో వైద్య పరీక్షలు చేసుకున్న 200 మంది కాలనీ వాసులు...!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవంబర్ 23 (జనం రిపోర్టర్): ఎంఐఎం అధినేత అసరుద్దీన్ ఓవైసీ ఆదేశాలతో వికారాబాద్ పట్టణంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంఐఎం పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ అన్నారు.శనివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని 32వ వార్డు శివరాం నగర్ మహావీర్ ఆసుపత్రి వైద్య సిబ్బందితో కలిసి ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో 200 మంది కాలనీ వాసులు ముందుకు వచ్చి వైద్య పరీక్షలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో వికారాబాద్ పట్టణంలో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. వచ్చేవారం శివ రెడ్డి పేటలో నిర్వహించబోయే ఉచిత వైద్య శిబిరానికి ఎంఐఎం ఎమ్మెల్యే హాజరుకానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ షరీఫ్,మహమ్మద్ ఇమ్రాన్,షేక్ జాలిల్, శైబాజ్ ఖాన్, మహమ్మద్ రఫీ, లాయర్ రవీందర్, మహమ్మద్ మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ ఫెరోజ్,తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం మండల పరిధిలో పలు గ్రామాల కళ్యాణ లక్ష్మీ,షాద్ ముబారక్ చెక్కులు పంపిణీ...

## ప్రతి ఆడబిడ్డకు అండగా ప్రభుత్వం ఉంటుంది ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....



రామగుండం/నవంబర్ 23(జనం రిపోర్టర్): రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమాన్నీ ఏర్పాటు చేసి చెక్కులు అందజేసిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ సందర్భంగా రామగుండం మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులు అయినటువంటి 235 మంది లబ్ధిదారులకు 2,35,27,260 ( రెండు కోట్ల ముప్పై ఐదు లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల అరవై) రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ... మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు.మహిళా సాధికారితనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సంక్షేమానికి ప్రభు త్వం పెద్దపీట వేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెడుతుందని చెప్పారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయ దానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే ఇటు కార్పొరేషన్ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది, అటు పల్లెల్లో రైతు సోదరలకు అండగా ఉండడానికి పూర్తి భరోసాను కలిపియ్యడం జరుగుతుంది.



### కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారెంటీ లు:-

ఇచ్చిన మాట ప్రకారంగా 11 నెలలు దగవక ముందే సాధ్యమైన అన్ని హామీలు నెరవేరుస్తూ ప్రజల మద్దతు పొందుతున్న ప్రజా పాలన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

6 గ్యారెంటీ లలో చేయూత:- తెలంగాణ ప్రజలకు చేయూత ఇవ్వాలని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా కలిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీది.

గృహ జ్యోతి:- ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలని, తెలంగాణ రాష్ట్రం లో ఏ ఒక్క ఇల్లు కూడా విద్యుత్ సరఫరా లేకుండా ఉండకూడదు అని 200 యూనిట్ల వరకు ప్రతి కుటుంబానికి ఉచితంగా విద్యుత్ అందజేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.

మహాలక్ష్మి:- తెలంగాణ రాష్ట్రం లో ఉన్న ప్రతీ అక్క- చెల్లమ్మ లు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్న, ఉచితంగా బస్ సౌకర్యం కల్పించినది మీకు కనిపించడం లేదా..

యువ వికాసం:- యువ వికాసం పథకం ద్వారా ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ 4వ. తరగతి నుండి 12వ. తరగతి వరకు ప్రపంచంతో పోటీ పడుతూ అన్ని సౌకర్యాలతో నిర్మించడానికి శంకుస్థాపన చేస్తున్నాం అది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి, ప్రజా పాలన.

రైతు భరోసా:- ఎద్దు ఏడ్చిన ఎవసం, రైతు ఏడ్చినా రాజ్యం, చరిత్రలో బాగుపడింది లేదు అందుకే రాష్ట్రం లో ఏ ఒక్క రైతు కట్లో కన్నీరు ఉండకూడదు అని దృఢ సంకల్పం తో కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో తనకు సాధ్యం కాని లక్ష రుణమాఫీ ని 9 నెలల కాలంలోనే 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేస్తున్న రైతు బంధవుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ఈ పంట కాలం నుండి వరి పంటకు 500 బోనస్ ఇవ్వడానికి అధికారులకు అన్ని ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.

ఇందిరమ్మ ఇండ్లు:- 20 నవంబర్ నుండీ ఇల్లు లేని ప్రతి నీరు- పేద కుటుంబాలకు 5 లక్షల వరకు ఇచ్చి వారికి నీడ కల్పించడానికి సిద్ధంగా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం.ఇవన్నీ యేడాది పాలన గడవకముందే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థలం కబ్జా...

## కూటమి నాయకుడు ఇంటి కోసం రోడ్డు నిర్మాణం...

## పాఠశాల విద్యార్థులకు రక్షణ కరువు....

## చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు

## పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేయనున్న గ్రామ పెద్దలు



భీమవరం నవంబర్ 23 జనం రిపోర్టర్ : ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కబ్జా చేసి విద్యార్థులకు రక్షణ లేకుండా చేసిన కూటమి నాయకుడి పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామపంచాయతీ పరిధిలోని రామాయణపురంలో ప్రైమరీ ప్రభుత్వ పాఠశాల ఉంది. అయితే ఈ పాఠశాల శిధిలావస్థకు చేరుకోవడంతో ఈ స్థలంలో నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం సుమారు 47 లక్షల నిధులను మంజూరు చేసింది .ఈ నిధులతో నూతన భవనాన్ని నిర్మిస్తుండగా ప్రహరీ గోడ నిర్మించాల్సిన స్థలాన్ని అక్కడ ఉన్న కూటమి నాయకుడు ఆక్రమించుకుని రోడ్డు నిర్మాణం చేసుకుంటున్న నేపథ్యంలో ఈ నూతన భవనానికి ప్రహరీ గోడ లేకుండా పోయింది. దీంతో ఈ పాఠశాలలో చదువుకోబోయే విద్యార్థులకు రక్షణ ఎక్కడ ఉంటుందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1970 సంవత్సరంలో అప్పటి దాతలు రామాయణం నరసింహమూర్తి, గాదిరాజు అప్పలరాజులు తమకు చెందిన 10 సెంట్లు స్థలాన్ని పాఠశాల భవనం కోసం ఆనాడు ఉచితంగా ఇచ్చారు. కాగా ఆనాడు అప్పటి ప్రభుత్వం పాఠశాల నిర్మించింది. నేడు ఈ పాఠశాల శిధిలావస్థకు చేరుకోవడంతో ప్రభుత్వం నూతన భవన నిర్మాణాన్ని చేపట్టింది.



ఇందులో భాగంగా పాఠశాల భవనం, వంట షెడ్డు, పాఠశాల చుట్టూ ప్రహరీగోడ నిర్మించాల్సి ఉంది. కాని రోడ్డు నిర్మాణం కోసం పాఠశాల వెనుక ఉన్న స్థలాన్ని కూటమి నాయకుడు కబ్జా చేయడంతో ప్రహరీ గోడ నిర్మాణానికి స్థలం లేకుండా పోయింది. విద్యార్థులకు రక్షణ లేకుండా పోయింది. ఈ కబ్జాపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చివరకు పాఠశాల స్థలాన్ని కూడా కబ్జా చేయడం దారుణమని, విద్యార్థులకు జరిగిన అన్యాయం పై త్వరలోనే జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని గ్రామ పెద్దలు వెల్లడించారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరించడంతో వారిపై కూడా గ్రామ పెద్దలు పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. అంతేకాకుండా రోడ్డు నిర్మాణం కోసం నూతనంగా ప్రభుత్వ నిర్మించిన వంట షెడ్డు అరుగును కూడా సదరు కూటమి నాయకుడు తొలగించడం కొసమెరుపు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




పొన్నూరు నవంబర్ 23. జనం రిపోర్టర్: ప్రపంచ దేశాలలోని రాజ్యాంగాలలో మన దేశ రాజ్యాంగం మహోన్నతమైనదని ఏపీలోని అమరావతి హైకోర్టు జస్టిస్ జీ.రామక్రిష్ణ ప్రసాద్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీలోని అమరావతి హైకోర్టు జస్టిస్ జీ.రామక్రిష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు న్యాయశాస్త్రాన్ని అభ్యసించి సమాజంలోని ప్రతి ఒక్కరికీ న్యాయం దక్కేలా కృషి చేయాలన్నారు. న్యాయశాస్త్రాన్ని అభ్యసించే విద్యార్థులు ప్రతి రోజూ కొత్త విషయాలను, సరికొత్త టెక్నాలజీలను నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. భారత పౌరులు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను కాపాడుటకు రాజ్యాంగంలో సమానత్వపు హక్కు, వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్రపు హక్కు, దోపిడీను నిరోధించే హక్కు, మత స్వాతంత్ర్యపు హక్కు, విద్య, సాంస్కృతిక హక్కులను రాజ్యాంగంలో పొందుపరచి వీటి పరిరక్షణ బాధ్యతలను న్యాయస్థానాలకు అప్పగించిందన్నారు. సమాజంలోని ప్రతి సమస్యను పరిష్కరించేది లాయరేనని పేర్కొన్నారు. న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులు ప్రతిరోజూ సమాజంలో ఎటువంటి సంఘటనలు, పరిణామాలు సంభవిస్తున్నాయో గమనిస్తూ ఉండాలన్నారు. న్యాయవాది వృత్తి సవాళ్లతో కూడుకున్నదని, ఇందులో రాణించాలనుకునే విద్యార్థులు పుస్తకాలు, జర్నల్స్ బాగా చదవాలన్నారు. ప్రస్తుతం డిజిటలైజేషన్, సైబర్ నేరాలు పెరుగుతున్నందు వలన న్యాయశాస్త్రం చదివే విద్యార్థులు ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి కొత్త టెక్నాలజీలపై పట్టు సాధించాలన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్స్, స్పోర్ట్స్, ఎంటర్‌టైన్‌మెంట్ వంటి అన్ని రంగాలు కూడా ప్రైవేటేజేషన్ చెందుతుండటం వలన ప్రతి ఒక్క కంపెనీ వారికి సంబంధించిన క్లైంట్లతో అగ్రిమెంట్లు, చట్టాలు చేసుకుంటున్నాయన్నారు. ఈ నేపథ్యంలో న్యాయశాస్త్రం చదివిన విద్యార్థులకు విపరీతమైన డిమాండ్ పెరిగిందన్నారు. న్యాయ శాస్త్రమంటే కోర్టులో వాదన చేసేవారు మాత్రమే కాదని ప్రతి పరిశ్రమ, కంపెనీలలో న్యాయశాస్త్రం చదివిన లీగల్ డిపార్ట్‌మెంట్ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు కార్యక్రమాల్లో సత్తాచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, నగదు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో హరిహరసుత అయ్యప్ప స్వామి మహా పడిపూజ

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 22, (జనం రిపోర్టర్): గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి రంగనాథ్ స్వామి దేవాలయం వద్ద ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, హాజరై అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు.ఆధ్యాత్మికతతో నిండిన వేడుక దేవాలయ ప్రాంగణం. రంగురంగుల పూలతో అలంకరించబడి. ప్రత్యేక మండపంలో శ్రీ విఘ్నేశ్వరుడు, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. అయ్యప్ప భజనలతో శరణు ఘోషలతో ప్రాంగణం మారుమోగింది. స్వామి వారికి విశిష్ట పూజా కార్యక్రమాలు పాలాభిషేకం, నెయ్యాభిషేకం, మరియు పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిరాటంకంగా కొనసాగాయి.అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు. ఈ



పూజ కార్యక్రమంలో సుమారు 1000 కి పైగా మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.వీరితో పాటు సుమారు 2 వేల మంది సాధారణ భక్తులు అయ్యప్ప స్వామి పూజకు తరలివచ్చారు. ఈ సందర్భంగాకార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన తప్పక కలిగి ఉండాలని అన్నారు .అయ్యప్ప స్వామి ఆచరించే నియమాలు భక్తులను నీతినిష్టలకు ప్రేరేపిస్తాయి అన్ని అన్నారు.ప్రతి ఒక్కరూ జీవితంలో ఒకసారి అయ్యప్ప మాల ధరించి స్వామి సేవలో పాల్గొనాలి అని పిలుపునిచ్చారు.స్వామి వారి పడిపూజా మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప తప్పక ఉంటుందని పేర్కొన్నారు.పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములతో పాటు పూజకు హాజరైన వేలాదిమంది భక్తులకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అయ్యప్ప స్వాములు, మహిళలు, పిల్లలు, గోపనపల్లి గ్రామస్థులు తదితరులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## పాపి రెడ్డి కాలనీ రైల్వే అండర్ బ్రిడ్జ్ లోని

# నీటిని తొలగించి పుణ ప్రారంభం..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 23, (జనం రిపోర్టర్): శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి కాలనీ నుండి చందానగర్ వైపు వెళ్లి చందానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నెలకొన్న సమస్యను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సంబంధిత అధికారులతో చర్చించి స్థానికప్రజలకు ఇబ్బంది కలగకుండా వాహదారులకు ఉపయోగపడేలా అండర్ బ్రిడ్జి ను అందుబాటులో ఉండే విధంగా తీసుకొచ్చారు. అందులో భాగంగా అండర్ బ్రిడ్జి లోకి వర్షపు నీరు చేరడంతో వచ్చిన నీటిని తొలగించే పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ భాస్కర్ తో పాటు తదితర కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సమస్యను మరల తలేత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టకి తీసుకువస్తే, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని అన్నారు..

# రైతు సంఘాన్ని బలోపేతం చేద్దాం

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్



నార్పల/నవంబర్ 23, జనం రిపోర్టర్: దేశానికి అన్నం పెట్టే రైతాంగం నేడు అనేక కష్టనష్టాలకు లోనై అవస్థలు పడుతోందని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్, సహాయ కార్యదర్శి మధు యాదవ్, మండల రైతు సంఘం కార్యదర్శి లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘాన్ని గ్రామస్థాయిలో బలోపేతం చేస్తున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. మండలం పరిధిలోని హెచ్. శోధన పల్లి, తుంపెర, పప్పూరు గ్రామాల్లో శనివారం గ్రామస్థాయి రైతు సంఘం కమిటీలను ఏర్పాటు చేశామని వారు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం సంక్షేమం, అభివృద్ధి విస్మరించి కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నాయని ఆరోపించారు. గిట్టుబాటు ధరలు లేక, ఎరువుల ధరలు పెరిగి రైతులు కుదేలవుతున్నారని తెలిపారు. రైతు సమస్యలపై గ్రామస్థాయి నుండి ఉద్యమాలను ఉధృతంగా నిర్వహిస్తామని తెలిపారు. తుంపెర గ్రామంలో రైతు సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులుగా శ్రీదేవి, కార్యదర్శిగా మాబూష, హెచ్. శోధనపల్లి రైతు సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులుగా సూర్యనారాయణ, కార్యదర్శిగా కాటమయ్య, పప్పూరు రైతు సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఈశ్వరయ్య, కార్యదర్శిగా ఆంజనేయులు ఎంపికైనట్టు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, మండల రైతు సంఘం కార్యదర్శి లలితమ్మ తెలిపారు.

# విజన్ 2047తో రాష్ట్ర అభివృది

సిఎం రిలీఫ్ ఫండ్ 39 లక్షలు రూపాయలు పంపిణీ




రేపల్లె /నవంబర్ 23, జనం రిపోర్టర్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 165 రోజులు గడిచాయని ప్రభుత్వం 165 విజయాలు సాధించిందని రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం విజన్ 2047 సంవత్సరానికి రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్గా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారని అనగానే తెలియజేశారు. అసెంబ్లీ సమావేశాలు జరిగిన పది రోజులలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు జనవరి 15 నాటికి రాష్ట్రంలో రహదారులన్నీ అభివృద్ధిపరిచి గుంతలు లేని రహదారులుగా చేయడం జరుగుతుందని




ఆయన తెలియజేశారు. గత వారం రోజుల్లో రాష్ట్రానికి 85 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుదిరిందని దీని ద్వారా 35 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ ఒక్కరూ రాష్ట్రంలో అనారోగ్యంతో ఇబ్బంది పడటం కూడదు అనే సంకల్పంతో సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు అందజేస్తున్నారని తెలియజేశారు రేపల్లె నియోజకవర్గం లో 39 లక్షల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గృహాలు నిర్మించుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నిధులతో కలిపి 2,50,000 అందజేయడం జరుగుతుందని గృహాలు నిర్మించుకునేవారు నూతనంగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. జల జీవన్ మిషన్ ద్వారా ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని. పురపాలక సంఘాల అభివృద్ధి పరిచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్క కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన కోరారు సభ్యత నమోదుకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి గోడపాటి శ్రీనివాసరావు కార్యదర్శి పంతాన్ని మురళీధర్ రావు టిడిపి నాయకులు రేపల్లె రామాంజనేయులు బొమ్మిడి రామకృష్ణ అనగాని శివప్రసాద్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నార్పల మండల అభివృద్ధి కోసం.. చేయూత ఇవ్వండి




నార్పల/నవంబర్ 23, జనం రిపోర్టర్: మండల టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) విజయవాడలో టిడిపిలోని కీలక నాయకులను, మంత్రులను శనివారం కలిశారు. శింగనమల నియోజకవర్గంలో కీలకమైన నార్పల మండలం అభివృద్ధి లేక వెనుకబాటుకు గురవుతోందని వారి దృష్టికి తీసుకుపోయారు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వంలోని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, టిడిపి అధ్యక్షులు, ఇతర నాయకులను కలిసి మండలంలో నెలకొన్న సమస్యల్ని, అభివృద్ధి పనుల్ని వారికి తెలిపారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఎటువంటి అభివృద్ధి లేకుండా పోయిందని, రోడ్లు అధ్వానంగా మారిపోయాయని తెలిపారు. గత పాలకులు సాగునీరు, తాగునీరు కూడా సక్రమంగా ఇవ్వలేకపోయారని వారి దృష్టికి తీసుకు పోయారు. గ్రామాల్లో వీధిలైట్లు కూడా గత పాలకులు వేయలేకపోయారని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, సర్పంచులు, గ్రామస్తులు ఎన్డీఏ కూటమి కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని వారి దృష్టికి తీసుకుపోయారు. కార్యక్రమంలో ఇతర టిడిపి నాయకులు కూడా పాల్గొన్నారు.

## కల్లు దుకాణాలను ప్రోత్స హిస్తున్న ఎక్సైజ్ శాఖ.?

# ఊర్లకు..ఊర్లు ముంచెత్తుతున్న కల్తీ కల్లు..?

- జిల్లా కేంద్రంలో కూతవేటు దూరంలో ఎక్సైజ్ శాఖ..!




- లైసెన్స్ పేరుతో కల్తీ మాఫియా..?
- కల్లు దుకాణాలలో కల్తీ తో బాధితులు ఆగ్రహం..!
- ఎక్సైజ్ శాఖ ఏం చేస్తుంది..?
- కల్తీని అరికట్టడంలో విఫలం...?

## - పర్యవేక్షణ కరువైన ఎక్సైజ్ శాఖ...!

## - సమాచారం ఇచ్చిన పట్టించుకోని వైనం..?

## కల్తీ కల్లు పై ప్రత్యేక కథనం లోకం తీరు

## - జిల్లా వ్యాప్తంగా జోరుగా కల్తీ కల్లు దందా....?

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 23(జనం రిపోర్టర్): పురాణాల్లో దేవతలు సైతం విశ్రాంతి కొరకు సురపానుకం అనే మత్తు రసాయాన్ని సేవించేవారు. అది పురాణాలలో గ్రంథాలలో ఉన్నట్టు చెబుతుంటారు. అది కాస్త రాను రాను ప్రజలలో కూడా కనువిప్పుగా మారింది మత్తు కోసం సహజ సిద్ధంగా దొరికే ఈత చెట్టు లేదా తాటి చెట్టు నుండి తీసిన కళ్ళు మాత్రమే సేవిస్తే ఆరోగ్యానికి బాగుంటుంది. ముఖ్యంగా కరోనా లాంటి కట్టడి చేసేందుకు,స్వయానా ప్రభుత్వమే స్వచ్ఛమైన కళ్ళు తాగితే నానా రకాల వ్యాధులు, దృఢమైన శక్తితో పాటు, ఆరోగ్యంగా పుష్టికారంగా క్యాన్సర్కు దూరంగా ఉంటామని ఆరోగ్యశాఖ చెప్పుకొచ్చిన మాట వాస్తవమే..? అయితే ఇదే అదునుగా చాలా కొంత కాలం నుండి కల్తీ మాఫియా ఒక ముఠాగా ఏర్పడి లైసెన్స్ పేరుతో స్వచ్ఛమైన కల్లును కల్తీ చేస్తున్నారు..!

### జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఎక్సైజ్ శాఖ..!

కామారెడ్డి కేంద్రంలో ఏరులై పాడుతున్న కల్తీకల్లు ఓవైపు ప్రాణాలు పోతున్న పట్టించుకోని అధికార యంత్రాంగం..? చాలా రోజుల నుండి కామారెడ్డి పట్టణంలో జోరుగా సాగుతున్న కల్తీకల్లు పై ఎక్సైజ్ దాడులు లేక పర్యవేక్షణ కరువై యధేచ్ఛగా యజమానులు విచ్చలవిడిగా కల్తీ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అనడంలో ఎలాంటి సందేహం లేదు అని చెప్పవచ్చు..? అదేవిధంగా శాఖకు సంబంధించిన అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోని వైనం. ఇట్టి కల్తీ మాఫియా వెనక ఎవరు హస్తం ఉంది అనే అనుమానం లేకపోలేదు.?



### అధికారులు సరిగ్గా పనిచేసి ఉంటే...?

బాధ్యతాయుతంగా సిబ్బంది,వారి పని వారు చేయడం వలన ఇలాంటి ఘటనలు జరిగేవి కావు ముఖ్య కారణం అధికారుల లోపమే అని పలువురు మందు బాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా డబ్బులతో మేము ప్రభుత్వ దుకాణాల లో కొనుగోలు చేసే కల్లు పైన కల్తీ మాఫియా బాదుడు ఎంతవరకు సమంజసం అని వాపోతున్నారు.

### ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా...!

కొనసాగిస్తున్నా ఈ మాఫియా ను ఎండగట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా షాపులు ఎలా ఉండాలి, వాటి నిబంధనలు ఏంటి, సమయపాలన, ఏ వయసు వారికి ఇవ్వాలి, అనే పరిజ్ఞానం లేని యాజమాన్యాలు, గుమస్తాలతో కల్తి మందుతో కూడిన కల్లును విక్రయిస్తున్నారు. ఇట్టి విషయంపై ప్రభుత్వం చర్య తీసుకొని తగు సూచనలతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ఆవేదన.



### లైసెన్స్ కొందరికి ప్రాతినిధ్యం అందరికా...?

స్వచ్ఛమైన కళ్ళు గీసే గీత కార్మికులు కొందరైతే వారిని అడ్డుపెట్టుకొని చలామణి చేస్తున్న కల్తీ మాఫియా ఓ రకంగా చెప్పాలంటే వీళ్లు నరమాంసభక్షకులుగా చలామనవుతున్నారని సమాచారం..? డబ్బుల కోసం ఇంత కక్కుర్తి.? చెట్టు నుండి తీసేది తక్కువ కల్తీ ఎక్కువ..? గీత కార్మికులు గీసిన కల్లు ను ముస్తేదారుల ముసుగులో జిల్లా వ్యాప్తంగా సరిపోయి కల్తీ కల్లు తయారు చేస్తున్నారు. ఇంత జరుగుతున్న కన్నెత్తి చూడని ఎక్సైజ్ శాఖ పనితీరు..?

### కల్తీ వల్ల లాభమేంటి...?

కల్తీ మందు వలన ప్రభుత్వానికి పన్ను ఎగవేత అదేవిధంగా తక్కువ ధర కి ఎక్కువ కల్తీ సప్లై..!ఎక్కువ అంతేకాక ఎక్కువ ధర తో విక్రయిస్తున్న సిలిక్ ఫీవర్ ల పేరుతో కల్తీ చేయడం వలన లాభాలు దండుకుంటున్న, యజమానులు, ముఖ్యంగా నిర్దిష్ట వయస్సు మించి చిన్న పిల్లలకు సైతం కల్లు విక్రయిస్తున్న సందర్భాలు చాలా ఉన్నాయి. అంతేగాక ప్రభుత్వ కల్లు దుకాణం ఏ విధంగా ఉండాలి, ఏ విధంగా నడుచుకోవాలో సిబ్బందికి తెలీదా..? ఎండా కాలం రాగానే, వరి కోతల సమయంలో ముందుగా మందుబాబులకు గుర్తొచ్చేది గ్రామీణ ప్రాంతాలలో అలవాటు పడిన ప్రజలు. జిల్లా కేంద్రంలో పని నిమిత్తం వచ్చిన గ్రామీణ పేదరిక ప్రజలు అసలు కల్లుగా కొనుక్కొని తాగుతున్న సందర్భం. అలాంటిది ప్రజల వ్యసనాన్ని అలుసుగా తీసుకొని కల్తీ కల్లు తయారుచేసి ఏరులై పారిస్తున్నారు. దండిగాని సొమ్ము చేసుకుంటూ లైసెన్స్ ఉంది సంఘానికి అనే ధీమాలో కల్లు యజమానులు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అక్కడక్కడ ఉదాహరణకు ఉన్న కల్లు దుకాణాలలో గత కొన్ని రోజులుగా కల్తీ అమ్ముతున్నట్లు వదంతులు వ్యాపించాయి. దీనికితోడు మందుబాబులు ఈ విధానం బాగాలేదని, తప్పు ఎక్కడ జరుగుతున్నా మేం మాత్రం నష్టపోతున్నారని వారు ఆరోపించడంతో అగ్నికి ఆజ్యం పోసినట్లయింది.

### బార్లను తలపించేలా కల్లు దుకాణాలు షాపులు..?

ఇదిలా ఉంటే కామారెడ్డి జిల్లాకు అతి సమీపంలో బార్లను తలపించేలా కల్లు దుకాణాలు ఏర్పాటు చేశారు. ఈ ప్రభుత్వ షాపు మెయిన్ రోడ్డుకు అనుకొని ఉన్నందువలన రాత్రి అయితే చాలు వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ రోడ్లలో మూలమలుపుకు అతి సమీపంగా ఉండడం పట్ల జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### పేరుకే కల్లు దుకణం అంతా కల్తీ మాఫియా..!

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న కేంద్రాలలో పేరుకే ప్రభుత్వ దుకాణం అమ్మేదంతా విచ్చలవిడిగా కల్తీ కళ్ళు దీనికి తోడు అధిక ధరలు లబోదిబో ఇవ్వమంటున్న కల్లు బాబులు, పట్టించుకునేవారు కరువై పర్యవేక్షణ లేక ఇలా మారుతున్నాయి. ఇలాంటి ప్రదేశాలలో కల్లు షాపు ఉండడంవల్ల వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక్కో గ్రామంలో పదుల స్థానంలో షాపులను కొనసాగిస్తున్నారు.

### ఆదాయమే ప్రభుత్వ లక్ష్యంగానా..?

విచ్చలవిడిగా జోరుగా కల్లు అమ్మడం వలన ప్రజలు యువత పెడదారి పడుతున్నారు. అని చింతన లేకుండానే కల్తీ కల్లు ఇష్ట మొచ్చినట్టు ఇష్టం వచ్చిన సమయంలో షాపులకు అడిగినంతగా కల్తీ ముస్తే దారుల ముసుగులో సప్లై చేస్తున్న పట్టించుకోని మొండి వైఖరి..? ఇకనైనా అధికార యంత్రాంగం పర్యవేక్షణతో కట్టుదిట్టంగా కల్తీ కి చర్య చరమగీతం పాడాల్సింది. సజావుగా అమ్మే విధంగా చర్యలు చేపడితే బాగుంటుందని మేధావి వర్గం భావిస్తుంది.

## సత్యసాయి జీవన విధానం అందరికి ఆదర్శం డా. రవీందర్ యాదవ్.

పేదల కోసం అహర్నిషలు పరితపించారు.

అభాగ్యులను అక్కున చేర్చుకొని మనోధైర్యం నింపారు.

సేవా కార్యక్రమాలను కొనసాగించడం గొప్ప పరిణామం.

సత్యసాయి బాబా జన్మదితంతన మహోత్సవం వేడుకలకు హాజరుకావడంపై రవీందర్ యాదవ్ హర్షం.



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 23. (జనం రిపోర్టర్): సత్యసాయి బాబా జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. పేద ప్రజలను అక్కున చేర్చుకొని అండగా నిలిచారని గుర్తు చేశారు. భక్తులకు బాబా మనోధైర్యాన్ని నింపి సుఖ సంతోషాలతో జీవించేలా ప్రోత్సహించారన్నారు. శనివారం మియాపూర్ ప్రశాంత్ నగర్ లోని సత్యసాయి నిలయంలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 99వ జన్మదిన మహోత్సవం సందర్భంగా వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆహ్వానం మేరకు జన్మదిన మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నట్లు రవీందర్ యాదవ్ వెల్లడించారు. జన్మదిన వేడుకల్లో పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజలను అక్కున చేర్చుకొని అండగా నిలబడ్డారన్నారు. కేవలం భక్తికే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ సత్యసాయి బాబా ముందున్నారని రవీందర్ యాదవ్ అన్నారు. సత్యసాయి బాబా ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలతో ప్రజల్లో నిత్యం జీవించే ఉన్నారన్నారు. సత్యసాయి భక్తుల హృదయాల్లో అనునిత్యం పూజించబడుతుంటారని రవీందర్ యాదవ్ అన్నారు..

## రాష్ట్ర డిజిపి డా. జితేందర్ చేతుల మీదుగా

# రామగుండం ట్రాఫిక్ ఎసిపి కి ప్రశంసాపత్రం....



రామగుండం/నవంబర్ 23, జనం రిపోర్టర్: రామగుండం ట్రాఫిక్ ఎసిపి జే.నరశింహులు పరకాల పోలీస్ స్టేషన్ లో సిఐ గా పని చేస్తున్నప్పుడు అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న నిందితుడిపై కేసు నమోదు చేసి అట్టి కేసు దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ ఫైల్ చేయగా సాక్షుల విచారణ అనంతరం మేజిస్ట్రేట్ నిందితుడికి 10 సం: ల కఠిన కారాగార జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమానా విధించడమైనది. ఛార్జ్ షీట్ ఫైల్ చేయుటలో, నిందితుడికి శిక్ష పడేటట్లు ఉత్తమ ప్రతిమ కనబరిచిన రామగుండం ట్రాఫిక్ ఎసిపి జే.నరశింహులు ని తెలంగాణా రాష్ట్రా డిజిపి డా: జితేందర్ అభినందిస్తూ, ప్రశంశ పత్రం అందజేయడం జరిగింది.

## శేరిలింగంపల్లి డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చుదిద్దుతా.. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్.



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 22 (జనం రిపోర్టర్): శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఏఈ భాస్కర్ తో కలిసి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.పనులలో నాణ్యత లోపం లేకుండా చూడాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు పనులను పూర్తి చేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, బస్వరాజ్, కుమారి, సుధారాణి, లక్ష్మి మరియు స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు..

# స్కూల్ పిల్లలకు సైనికులు పట్ల గౌరవం పెరిగే విధంగా, సైనికులు ఏ విధంగా సరిహద్దులో పనిచేస్తారో తెలియజేసిన సాహితీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం..



కాకినాడ జిల్లా, జగ్గంపేట, జనం రిపోర్టర్,నవంబర్ 23: కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గోకవరం రోడ్డులో గల సాహితీ ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో పిల్లలకు వినోదంలో భాగంగా జేవియర్ సినిమా థియేటర్ లో సినిమాని సైనికులు ఏ విధంగా సరిహద్దు లో పనిచేస్తారు. పిల్లలకు సినిమా ద్వారా చూపించారు. ఈ సందర్భంగా సాహితీ స్కూల్ కస్పాండెంట్ దాట్ల కృష్ణ వర్మ మాట్లాడుతూ పిల్లలు చలనచిత్రంలో కుటుంబం అనేది సాధారణంగా ఇల్లు కుటుంబ నేపథ్యంలో పిల్లలకు సంబంధిత చలన చిత్రంలో జీవిత శైలిని పిల్లల కోసం, ప్రత్యేకంగా పిల్లలు సాహసం, యుద్ధం, మ్యూజికల్, కామెడీ మరియు సాహిత్యం, వంటి తెలుసుకొని కేవలం సామాజిక నిర్మాణాలు మాత్రమే కాకుండా పిల్లలందరికీ సంబంధిత భావోద్వేగాలతో వ్యవహరించే తత్వం వారిలో కలగాలని, బాలలకు చలన చిత్రంలో మంచి సందేశాన్ని తెలుసుకుంటారని, అనుబంధం, స్నేహం, అభివృద్ధి, వ్యక్తుల మధ్య సంబంధాలు, యువతీ యువకులు అన్వేషణ మొదలగు విషయాలు తెలుసుకొని విద్యార్థులలో పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యా బోధకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ పి ఆపరేటర్ల సమస్యలను ఈ నెల 28న. జరిగే

# స్ట్రక్చర్ సమావేశంలో మాట్లాడతాం....

**సింగరేణి కి 33వేల కోట్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్.....**

**కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుంటే ఆందోళనలు చేపడుతాం.**

**ప్రెస్ మీట్ లో ఏఐటియుసి నాయకులు వై.వి.రావు, కే.స్వామి....**




రామగుండం/నవంబర్ 23, జనం రిపోర్టర్: సింగరేణి లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసే స్ట్రక్చర్ సమావేశాలు ఈ నెల 28న. కొత్తగూడెం లో జరుగుతాయని, అందులో కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని, లేనిచో ఏఐటియుసి ఆద్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, గుర్తింపు సంఘం ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి లు పేర్కొన్నారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడుతూ... సింగరేణి లో గత పది సంవత్సరాల నుండి స్ట్రక్చర్ సమావేశాలు జరుగలేదని, దాని వల్ల కార్మికుల అనేక సమస్యలు పరిష్కారం కాక పెండింగ్ లో ఉన్నాయని వారు పేర్కొన్నారు. సింగరేణి లో గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలిచిన వెంటనే యాజమాన్యం కు చట్టబద్దంగా జరగాల్సిన మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ, జి.ఎం.కమిటి, జేసిసి, స్ట్రక్చర్, సి అండ్ ఎం డి లెవెల్ సమావేశాలు జరుపాలని లేఖ రాయడం జరిగిందని, తొమ్మిది నెలల ఆలస్యం తో గుర్తింపు పత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ముఖ్యంగా సింగరేణి లో ఈ.పి ఆపరేటర్ ల సమస్యలను పరిష్కరించాలని, కార్మికుల కు పెర్క్స్ పై ఆదాయం పన్ను యాజమాన్యమే అధికారుల కు చెల్లించే విధంగా ఇవ్వాలని, మైనింగ్ , ట్రేడ్స్ మెన్, కార్మికుల సమస్యలు, అదేవిధంగా సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న 33వేల కోట్ల రూపాయలు చెల్లించాలని, తదితర అంశాలపై ఈ నెల 28న. జరిగె స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తామని వారు తెలిపారు. యాజమాన్యం కార్మికుల కు సంబంధించిన న్యాయ మైన సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు జూపాక రాంచందర్, కందుకూరి రాజారత్నం, జీగురు రవిందర్,ఎం.రాంచంద్రారెడ్డి, గండి ప్రసాద్, గుర్రం ప్రభుదాస్, ఏలేశ్వరం సత్యనారాయణ, బొల్లం రాంమోహన్, గంగాధర్, వేముల రమేష్, భక్తి శ్రీనివాస్, ఎన్. రమేష్, బుడిమె సమ్మయ్య పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఎనిమిది మంది అరెస్టు

రేపల్లె నవంబర్ 23 జనం రిపోర్టర్: రేపల్లె ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలోని రెండు మండలాల్లో దాడులు జరిపి 8 ప్రదేశంలో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ దివాకర్ తెలియజేశారు శనివారం అని మాట్లాడుతూ తమ పరిధిలోని రేపల్లె భట్టిప్రోలు మండలాల్లో బెల్ట్ షాపుల విక్రయాలపై దాడులు నిర్వహించగా 8 ప్రదేశాల్లో 20,16 లీటర్ల మద్యం సీట్ చేయటం జరిగిందని ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అక్రమంగా మధ్య విక్రయాలు చేసిన బెల్ట్ షాపులు నిర్వహించిన చట్టపరమైన చర్యలు తప్పు అన్నారు లైసెన్స్ లేకుండా మద్యం విక్రయాలు చేయడం నేరమని ఆయన తెలియజేశారు ఈ దాడులలో సిబ్బంది పాల్గొన్నారు

## ఆర్ఎస్పీ జన్మదినము సందర్భంగా వృద్ధులకు

# పండ్లు పంపిణీ చేసిన చాతల్ల వేణుగోపాల్



హసన్ పర్తి మండలం నవంబర్ 23 జనం రిపోర్టర్ : ఈరోజు ఎస్ఎస్ యు హనమకొండ జిల్లా అధ్యక్షుడు వేల్తూరి సాయికుమార్ అధ్యక్షతన భీమారంలోని లార్డ్స్ అనాధ వృద్ధ ఆశ్రమంలో డాక్టర్ ఆర్,ఎస్, ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్పీ టీం జిల్లా ఇంచార్జ్ చాతల్ల వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని తన చేతుల మీదుగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చాతల్ల వేణుగోపాల్ మాట్లాడుతూ స్వేరోస్ ఇంటర్నేషనల్ ఫౌండర్ సుప్రీం స్వేరో డాక్టర్, ఆర్,ఎస్ ,ప్రవీణ్ కుమార్ తెలంగాణ గురుకులాల కార్యదర్శిగా ఉన్న సమయంలో ఎంతోమంది పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన దార్శనికుడు అని అతను చేసిన సేవలను కొనియాడడం జరిగింది అంతేకాకుండా ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఆరు సంవత్సరాల పదవి ఉన్న ఐపీఎస్ అడిషనల్ డీజీపీ పదవికి రాజీనామా చేసి అనునిత్యం ప్రజల మధ్యలో ఉండుకుంటూ ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న గొప్ప నాయకుడు అని అలాంటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలను వృద్ధుల మధ్యలో జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్రమం నిర్వాహకులు డాక్టర్ నరేష్, కుమ్మరి సుభాష్,మూల నరోత్తము రెడ్డి, సౌరం రవితేజ, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ




పొన్నూరు నవంబర్ 23. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పెదకాకాని మండలంలో శనివారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఉప్పలపాడు గ్రామానికి చెందిన మున్నంగి సాంబశివరావు, పెదకాకాని గ్రామానికి చెందిన కానుగంటి లక్ష్మి, షఫీ దాస్, నంబూరు గ్రామానికి చెందిన నేలపాటి నాగేశ్వరమ్మ, రామచంద్రపాలెం గ్రామానికి చెందిన గోగినేని వెంకట సుబ్బమ్మ తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన కడియాల పూర్ణచంద్రరావు లకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ధూళిపాళ్ల మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవడం కోసం సీఎం సహాయనిధి అందించటం జరిగిందని ధూళిపాళ్ల పేర్కొన్నారు. సీఎం సహాయనిధి అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు.




పొన్నూరు నవంబర్ 23.రిపోర్టర్ జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ,"రాజ్యాంగం-ప్రాథమిక హక్కు"పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పొన్నూరు- నిడుబ్రోలు జైభీం సమూహం ఆధ్వర్యంలో జరిగింది. పొన్నూరు-నిడుబ్రోలు జై భీమ్ సమూహం కార్యనిర్వాహక వర్గం వేముల నిరీక్షణ రాజు, యడ్ల వందనం, వై.శామ్యూల్ రాజ్, గుమ్మడి రోశయ్య, మంద్రు వెంకటరత్నం. పాల్గొన్నారు.విద్యార్థి దశనుండే రాజ్యాంగం పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని వారు పేర్కొన్నారు.




## రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు



రేపల్లె నవంబర్ 23 జనం రిపోర్టర్ : రాష్ట్ర ప్రభుత్వం పండిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయబాబు తెలిపారు. శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు పై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల పండించిన పంట నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉండాలని అటువంటి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ వద్దనున్న ధాన్యాన్ని నిబంధనలకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలకు లోబడి సిద్ధం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయబాబు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలుకు లోబడి ఉన్న ధాన్యానికి కామన్ వెరైటీకి క్వింటాకు 2300 రూపాయలు చెల్లించడం జరుగుతుంది అన్నారు 75 కేజీల ధాన్యానికి 1725 రూపాయలు 40 కేజీల ధాన్యానికి 928 రూపాయలు చెల్లించటం జరుగుతుందని ఆయన తెలియజేశారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ సందర్భంగా నిబంధనల గోడపత్రికలను వారు విడుదల చేశారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బండి రజిని



హసన్ పర్తి మండలం నవంబర్ 23 జనం రిపోర్టర్: హసన్ పర్తి మండల పరిధిలోని సీతా నాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ది కరుణాకర్ రెడ్డి తండ్రి పెద్ది రాజు రెడ్డి మరణించగా విషయం తెలుసుకున్న హసన్ పర్తి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు డా.బండి రజిని కుమార్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని పరామర్శించడం జరిగింది.ఈ కార్య క్రమం లో మల్లారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు, మరియు సీతా నాగారం గ్రామ పార్టీ అధ్యక్షులు రవి యాదవ్, మాజీ సర్పంచులు రవి, ఐలయ్య, మరియు పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ సంపత్, కొమురయ్య, మరియు పిఎసియస్ మాజీ చైర్మన్ కొమురా రెడ్డి, పార్టీ ముఖ్యులు పాల్గొన్నారు.

## మరుగున పడ్డ ఎస్ సి ఎస్ పి కమ్యూనిటీ భవనము




నందలూరు, నవంబర్ 23, జనం రిపోర్టర్: మండల పరిధిలోని పాటూరు.గ్రామపంచాయతీ ఎర్రి పాపయ్య గారి పల్లి లో (2013-14) నిర్మించిన ఎస్ సి ఎస్ పి. కమ్యూనిటీ భవనము పట్టించుకునే నాధుడు కరువై మరుగున పడిందని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ డాక్టర్ డేవిడ్ కళ్యాణ్ రాజ్ అన్నారు. శనివారం గ్రామంలోని కమ్యూనిటీ భవనాన్ని పరిశీలించారు.అనంతరం డేవిడ్ మాట్లాడుతూ పాటూరు గ్రామ నికి వెళ్లే రోడ్డు మార్గంలో ప్రభుత్వ పశువుల వైద్యశాల సమీపంలో ఏర్పాటుచేసిన ఈ కమ్యూనిటీ భవనము నిరుపయోగంగా ఉండడానికి ముఖ్య కారణం అధికారుల బాధ్యత లోపం కారణంగా కంప చెట్లు పూర్తిస్థాయిలో మొలవడం, సరైన వసతులు లేక ప్రజలు వాడుకోలేని పరిస్థితి కి వచ్చిందన్నారు. ప్రజాధనం ప్రభుత్వ నిధులు లక్షల్లో భారీ స్థాయిలో వృధా అయినా ఇటు నాయకులు గానీ ప్రభుత్వ అధికారులు గానీ పట్టించుకోవడం లేదన్నారు. నందలూరు మండలనికి సంబంధించిన అధికారులు ఇప్పటికైనా స్పందించి వాడుకలోకి తీసుకురావాల్సిందిగా అధికారులను కోరారు. ఈ సమస్యను పాటూరు గ్రామపంచాయతీ, ఎర్రి పాపయ్య గారి పల్లి.గ్రామ ప్రజలు కమ్యూనిటీ భవనాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకురావాలని కోరుతున్నారన్నారు.

## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అద్భుత విజయం

**మండలంలో బీజేపీ సంబరాలు**



నందలూరు, నవంబర్ 23, జనం రిపోర్టర్: దేశంలో భారతీయ జనతా పార్టీ మతతత్వ పార్టీ అంటూ కాంగ్రెస్ కూటమి ఎన్ని కుట్రలు చేసినా మహారాష్ట్ర ప్రజలు ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలంగా విశ్వసిస్తున్నారని, నమ్ముతున్నారని, బలపరుస్తున్నారని మరోసారి ఈ ఎన్నికల ఫలితాలతో నిరూపితమైందనీ రాజంపేట బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ డాక్టర్ అరిగే రాంప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రజలు ఎన్ డి ఏ కూటమికి ఊహకందని అద్భుత విజయాన్ని అందించారని అన్నారు. శనివారం మహారాష్ట్ర అసెంబ్లీ ఫలితాల లో అద్భుత విజయం సాధించిన సందర్భంగా అరవపల్లె లోని ట్రావెలర్స్ బంగాళా కూడలిలో ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకులు షబ్బీర్ అహ్మద్, గిరిజ మోర్చా నాయకులు మస్తానయ్య, బీసీ నాయకులు హిమగిరి యాదవ్, మండల అధ్యక్షుడు శివారెడ్డి, కమాల్ బాషా, జయకుమార్ రెడ్డి, మురళి, రమేష్, గోపి, మల్లి, గెలివి శివశంకర్ శెట్టి తదితరులు హాజరయ్యారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




హసన్ పర్తి మండలం నవంబర్ 23 జనం రిపోర్టర్: హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) 6 మంది లబ్ధిదారులకు సుమారు 2 లక్షల 6 వేల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు.ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన - సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు అడుప మహేష్, యకంబ్ర చారి, సౌరం అభిలాష్ , గ్రామ శాఖ అధ్యక్షులు ముచ్చర్ల స్టాలిన్, గొలుసుల సంతోష్, ఈర్ల రాజేందర్, నర్సింగోజు నరేందర్ చారి, లింగాస్వామి, మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి ఎమ్మెల్యే ను కలిసిన

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు



అమరచింత (వనపర్తి) నవంబర్ 23 జనం రిపోర్టర్: డిసెంబర్ 1న హైదరాబాద్ లో జరుగు మాలల సింహగర్జనను విజయవంతం చేసేందుకు సహకరించాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కలిశారు. ఎమ్మెల్యే సమక్షంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి వనపర్తి జిల్లా మాదారి భోజరాజు ఆధ్వర్యంలో హైదరాబాదులో జరుగు డిసెంబర్ ఒకటవ తేదీన మాలల సింహగర్జన గోడపత్రికలను వనపర్తి శాసనసభ్యులు తూడిమేఘా రెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న మాలలకు కాంగ్రెస్ పార్టీ నుండి పూర్తి సహకారం అందించాలని భోజరాజు ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి కార్యవర్గ సభ్యులు, మాదారి సురేష్ కుమార్ రఘురాం, తమ్ముటం శ్రావణ్ కుమార్ బండారి రాజ్ కుమార్ మాదారి బాలస్వామి చార గుండ్ల యాదగిరి కురుమూర్తి గుర్రాల నరసింహులు, మూల చంద్రశేఖర్ ఆటో మూర్తి కూడా శివచరణ్ కోడె రంగస్వామి తదితరులు పాల్గొని పాల్గొన్నారు.

# దివ్యంగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



హసన్ పర్తి మండలం నవంబర్ 23 జనం రిపోర్టర్: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య. దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ జె ఎన్ ఎస్ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల క్రీడా మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ క్రీడా పోటీలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి ఎంపీ డా.కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై వారి చేతులమీదుగా జెండా ఊపి ప్రారంభించారు.

## మహిళల సమస్యలు తెలుసుకోవడానికి పల్లెనిద్ర



వేటపాలెం/నవంబర్ 23, జనం రిపోర్టర్: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ వేటపాలెం ఎస్ ఐ ఎం వెంకటేశ్వర్లు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు పరిధిలోని రాత్రి బస చేసి ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. సర్వోదయ కాలనీ లోని సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి, సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి ప్రజలకు వివరించి వాటి బారిన పడకుండా ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలో అవగాహన కల్పించారు. వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్వోదయ కాలనీలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించినారు. కాలనీ లోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై స్థానికంగా జరుగు తున్న అసాంఘిక కార్యకలాపాలు, వివాదాలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలను ఉద్దేశించి ఎస్ ఐ మాట్లాడుతూ ఏదైనా సమస్య ఎదురైతే మహిళలు పోలీస్ స్టేషన్కు వచ్చి చెప్పుకోవాలంటే ఇబ్బంది గా భావిస్తారన్నారు. అందువలన మహిళల యొక్క సమస్యలను తెలుసుకోవ డానికి పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా మీ మధ్యకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం వేటపాలెం ఎస్సై ఎమ్.వెం కటే శ్వర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గు న్నారు.


# జీడిపప్పు దినోత్సవ వేడుకలు



వేటపాలెం నవంబర్ 23 (జనం రిపోర్టర్): జాతీయ జీడిపప్పు దినోత్సవ వేడుకల సందర్భంగా జీడిపప్పు కార్మికులకు వివిధ రకాల కార్యక్రమాలు శు క్రవారం నిర్వహించారు. నవంబర్ 23న జాతీయ జీడిపప్పు దినోత్సవం సందర్భంగా రావి మస్తాన్రెడ్డి, బక్క సీతారామమ్మను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జీడిపప్పు ఉత్పత్తిదారుడు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 23న జాతీయ జీడిపప్పు దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీడిపప్పు ఎంత కమ్మదనమో అందులో పని చేసే కార్మికుల నైపుణ్యం అంతే మోతాదులో ఉంటుందని అన్నారు. జీడిపప్పు వన్నెగలిగి, పప్పు వినియోగదారులకు మనసుకు హత్తుకుంటుందని అన్నారు. జీడిపప్పు ఉత్పత్తిలో సాంకేతిక విధానం అమల్లోకి వచ్చిప్పటికీ బాయిలింగ్ సిస్టం పీలింగ్ మిషన్స్, స్టార్టింగ్ మిషన్స్ వచ్చిన తర్వాత కార్మికుల అవసరం తగ్గుతుందని అన్నారు. కార్మికులచే వలిచిన జీడిపప్పుకు ఉన్న నాణ్యత, మిషన్ ద్వారా పొట్టు ఊడదీసిన పప్పు రుచికి తేడా వివరించారు. జీడిపప్పు పరిశ్రమలో క్రమంగా కార్మికుల అవసరం తగ్గుతుందని అన్నారు. నైపుణ్యం గల కార్మికుల అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జీడిపప్పు దైనందిన జీవితంలో ప్రత్యేక స్థానాన్ని ఆక్రమించిందని అన్నారు. జీడిపప్పులో కొవ్వును కరిగించే గుణం ఉందని అన్నారు. జీడిపప్పు మధుమేహం, హృద్రోగ వ్యాధిగ్రస్తులు వాడవచ్చని వైద్యులు చెపుతున్నారని అన్నారు. జీడిపప్పులో క్యాల్షియం, పీచు పదార్థం కలిగి ఉందని అన్నారు. కార్యక్రమంలో ఉత్పత్తిదారులు చుండూరి నాగాంజనేయులు, రామకృష్ణ, కరణం మురళీకృష్ణ, హరి ప్రసాదరావు, భాస్కర్, రమేషు, అయ్యప్ప, సత్యానందం, రజిని, రోశమ్మ, మున్ని, గుల్జారా, భువనేశ్వరి, సుజాత, సునీత, సుబ్బులు, మాబు, వల్లి, పద్మ పాల్గొన్నారు.

## ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్

## పోటీలకు సెయింట్ ఆన్స్ కాలేజ్ విద్యార్థినిలు..



వేటపాలెం నవంబర్ 23 ( జనం రిపోర్టర్): వేటపాలెం సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల, బి.టెక్ విద్యార్థినిలు ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణ రావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బి.టెక్, యం.బి.ఎ మొదటి సం చదువుతున్న విద్యార్థినులు జవహర్లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటి, కాకినాడ తరపున ఇంటర్ యూనివర్సిటి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించినట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా. సి. హెచ్ హరి కిషన్ తెలిపారు. కళాశాలలో బి.టెక్ చదువుతున్న విద్యార్థినులు వి. జయవేద, సిహెచ్. జ్యోత్స్న గాయత్రిలు, యం.బి.ఎ మొదటి సంవత్సరము చదువుతున్న డి. లావణ్య, నాగార్జున నగర్ (గుంటూరు)లో ఈనెల 26 నుండి 28 వరకు జరగనువజన్న సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటి వెయిట్ లిఫ్టింగ్ టోర్నమెంట్లో జవహర్లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటి, కాకినాడ తరపున పాల్గొంటున్నట్లు కళాశాల వ్యాయమ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. వీరికి కళాశాలలో రెపటి నుండి సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటి వెయిట్ లిఫ్టింగ్ టోర్నమెంట్ పోటీలకు కళాశాలలో, వ్యాయమ ఉ పాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యములో శిక్షణ ఇస్తున్నారు. డి. లావణ్య, వి. జయవేద, సిహెచ్. జ్యోత్స్న గాయత్రిలు సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటి వెయిట్ లిఫ్టింగ్ టోర్నమెంట్లో గెలుపొందాలని కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, శు భాకాంక్షలు తెలియజేశారు..

# స్పోర్ట్స్ న్యూస్

# పట్టు విడవని పాక్.. తగ్గేదేలే అంటున్న భారత్!




త్వరలో పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ పాల్గొంటుందా లేదా అనే విషయం ఇప్పుడు అత్యంత హాట్ టాపిక్స్ లో ఒకటిగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో నిన్న మొన్నటి వరకూ ఉన్న హెూప్స్ కూడా ఆవిరైపోతున్నాయనే సంకేతాలు వినిపిస్తున్నాయి. దీనికి కారణం... వాస్తవ పరిస్థితులకు విభిన్నంగా పాక్ క్రికెట్ బోర్డు మొండి వైఖరే అని తెలుస్తోంది. / అవును... ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే పూర్తిస్థాయిలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని అంటున్నారు. మరోపక్క టోర్నమెంట్ ను హైబ్రిడ్ మోడల్ లో నిర్వహిస్తేనే పాల్గొంటానని భారత్ (బీసీసీఐ) ఐసీసీకి తేల్చి చెప్పింది. అయినప్పటికీ పాకిస్థాన్ మాత్రం మొండిపట్టు వీడటం లేదు. బుమ్రా కంగారూ వెన్నువిరిచాడు ఈ పరిస్థితుల నేపథ్యంలో పాక్ క్రికెట్ బోర్డ్ (పీసీబీ) ఛైర్మన్ మొహసీన్ నఖ్వీ మీడియాతో మాట్లాడారు. లాహెూర్ లోని గడాఫీ స్టేడియంలో పనులను పరిశీలించిన అనంతరం స్పందించిన ఆయన... ఛాంపియన్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్ లో నిర్వహించడానికి ఆసక్తి చూడం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఆందోళన అవసరం లేదని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా... ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించిన ప్రతీ జట్టూ పాకిస్థాన్ కు వచ్చేందుకు సిద్ధంగా ఉందని చెప్పిన నఖ్వీ... ఈ విషయంలో భారత్ కు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తాము వారితో చర్చించి పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా అన్ని జట్లూ పాకిస్థాన్ కు వస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈసారి 8 రోజుల ముందే ప్రధానంగా... "క్రీడలు వేరు, రాజకీయాలు వేరు.. క్రీడలను రాజకీయం చేయడం నాకు ఇష్టం లేదు.. త్వరలో ఐసీసీ షెడ్యూల్ ను ప్రకటిస్తుంది.. తద్వారా మేము సన్నాహాలను పూర్తి చేస్తాం.. ఐసీసీ స్పందన కోసం ఎదురుచూస్తున్నాం" అంటూ నఖ్వీ స్పష్టం చేశారు! కాగా... వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చిలో ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉన్న సంగతి తెలిసిందే. అయితే.. పాక్ వెళ్లి ఆడేందుకు భారత్ జట్టు సిద్ధంగా లేని విషయాన్ని ఐసీసీకి స్పష్టం చేసింది. దీంతో... టోర్నీని హైబ్రిడ్ మోడల్ లో నిర్వహించాలని.. ఇందులో భాగంగా భారత్ ఆడే మ్యాచ్ లను యూఏఈలో నిర్వహించాలని పాక్ క్రికెట్ బోర్డును ఐసీసీ కోరింది. అయితే... అందుకు పీసీబీ అంగీకరించడం లేదు!



## తండ్రికి మించిన తనయుడు కాబోతున్నాడా?
# అతడి ఊచకోత రేంజ్ తెలిస్తే?

మన దేశంలో క్రికెట్ కున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ ఆటలో తమదైన ముద్ర వేసిన వారికి కొదవ లేదు. అయినప్పటికీ కొందరు ఆటగాళ్ల పేర్లు చెప్పినంతనే.. జనరేషన్లతో సంబంధం లేకుండా సదరు ఆటగాడి ఆటకు ఫిదా అయ్యేటోళ్లు కోట్లల్లోనే ఉంటారు. ఆ కోవలోకే వస్తాడు వీరేంద్ర సెహ్వాగ్. బ్యాట్ పట్టుకొని పిచ్ లోకి ఎంట్రీ ఇచ్చాడా? క్రీజ్ లో ఉన్నంతవరకు బౌలర్లు వేసే బంతుల్ని కఠినంగా శిక్షిస్తూ.. స్కోర్ బోర్డును పరుగులు తీయించే అతడి స్టైల్ అందరిని ఆకర్షిస్తూ ఉంటుంది. ప్రత్యర్థి బౌలర్లకు తన బ్యాట్ తో చుక్కలు చూపే సెహ్వాగ్ ఆట నుంచి రిటైర్ అయినప్పటికీ.. అతడి దూకుడ్ని ఇప్పటివరకు మర్చిపోయింది లేదు. ఇప్పుడు ఆ లోటును తీరుస్తూ.. ఎంట్రీ ఇచ్చేశాడు అతడి కొడుకు. ఎంట్రీ మ్యాచ్ తోనే పరుగుల వరద పారించిన అతడు.. ఏకంగా డబుల్ సెంచరీ కొట్టేసి వార్తల్లో నిలిచారు. కూచ్ బెహార్ ట్రోఫీలో ఢిల్లీ తరపున బరిలోకి దిగాడు సెహ్వాగ్ కుమారుడు ఆర్యవీర్. తాను ఎదుర్కొన్న మొదటి బంతి నుంచే బ్యాట్ తో బలంగా సమాధానం ఇచ్చిన ఇతగాడి దెబ్బకు స్కోర్ బోర్డులు పరుగులు తీసింది. మొదటి పరుగును ఎంత దూకుడుగా తీశాడో.. అంతే దూకుడుగా ఫిఫ్టీ.. సెంచరీ.. ఇలా మైల్ స్టోన్స్ ను అలవోకగా దాటేసిన ఇతడు.. మొదటి మ్యాచ్ లోనూ డబుల్ సెంచరీని చేసేశాడు. ప్రత్యర్థి మేఘాలయ జట్టుకు చుక్కలు చూపించిన ఇతడు తాను ఎదుర్కొన్న 229 బంతులకు 200 పరుగులు చేయటంతో.. ఢిల్లీ జట్టు భారీ స్కోర్ ను నమోదు చేసింది. ఆర్యవీర్ చేసిన డబుల్ సెంచరీలో రెండు సిక్సర్లు.. 34 బౌండరీలు ఉండటం గమనార్హం. అంటే.. ఫోర్లు.. సిక్సులతో అతడు 148 పరుగులు చేసిన ఆర్యవీర్ విధ్వంసకర బ్యాటింగ్ తో ఢిల్లీ జట్టు 2 వికెట్ల నష్టానికి 468 పరుగులు చేసింది. మరోవైపు మేఘాలయను కేవలం 260 పరుగులకే ఢిల్లీ జట్టు కట్టడి చేసింది. వీరేంద్ర సెహ్వాగ్ కొడుకు విధ్వంసకర బ్యాటింగ్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. తండ్రి మాదిరి ఫార్మాట్ ఏదైనా బ్యాట్ తో చెలరేగే సెహ్వాగ్ దూకుడును ఆయన కొడుకు కూడా కొనసాగిస్తారా? అన్నది రానున్న రోజుల్లో తేలనుంది. తొలి మ్యాచ్ లో ప్రదర్శించిన దూకుడును కంటిన్యూ చేస్తే.. టీమిండియాలో చోటు దక్కించుకోవటానికి ఎక్కువ కాలం పట్టదనే చెప్పాలి.



## బీజీటీ.. తెలుగు కుర్రాడు నిలిపాడు..
# బుమ్రా కంగారూ వెన్నువిరిచాడు

సొంతగడ్డపై చరిత్రలో ఎన్నడూ లేని విధంగా న్యూజిలాండ్ తో మూడు టెస్టుల సిరీస్ లో క్లీన్ స్వీప్ అయి.. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ లేకుండానే పర్యటనకు వెళ్లి.. మరో కీలక బ్యాట్స్ మన్ గాయపడి జట్టుకు దూరమైన సందర్భంలో.. బోర్డర్-గావస్కర్ ట్రోఫీ (బీజీటీ) బరిలో దిగిన టీమ్ ఇండియా మొదటి టెస్టు మొదటి రోజు మంచి ప్రదర్శనే చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగి కేవలం 150 పరుగులకే ఆలౌటైనా.. బౌలింగ్ లో ప్రత్యర్థిని అంతకన్నా తక్కువకే కట్టడి చేసేలా కనిపిస్తోంది. మొత్తంగా చూస్తే మొదటి రోజు ఆటలో తెలుగు కుర్రాడు నిలిపితే.. కెప్టెన్ బుమ్రా కంగారూల వెన్నువిరిచాడు.' 7 నెలల్లోనే అంతర్జాతీయ స్థాయికి ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ తో వెలుగులోకి వచ్చాడు తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి. కేవలం 21 ఏళ్ల వయసున్న నితీశ్.. ఏప్రిల్ 5న సన్ రైజర్స్ హైదరాబాద్ తరఫున తొలి మ్యాచ్ ఆడాడు. పంజాబ్ కింగ్స్ పై 37 బంతుల్లోనే 64 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ అతడి కెరీర్ ను మలుపు తిప్పింది. నిలకడగా 135 కిలోమీటర్ల వేగంతో బంతులు వేయగల కుర్రాడు కావడంతో టీమ్ ఇండియా సెలక్టర్ల కన్ను పడింది. ఐపీఎల్ లో మొత్తం 303 పరుగులు చేశాడు. 3 వికెట్లు పడగొట్టాడు. ఆ వెంటనే జింబాబ్వే పర్యటనకు ఎంపికైనా గాయంతో దూరమయ్యాడు. గత నెలలో బంగ్లాదేశ్ తో టి20 సిరీస్ లో చోటు దక్కించుకుని ఢిల్లీలో జరిగిన రెండో టీ20లో 74 పరుగులు చేసి, 2 వికెట్లు తీశాడు. రంజీ ట్రోఫీలోనూ ఆకట్టుకోవడంతో నితీశ్ కు టెస్టు జట్టులోనూ చోటుదక్కింది. కాగా, శుక్రవారం మొదలైన టెస్టులో తొలి ఇన్నింగ్స్ లో టీమ్ ఇండియా టాప్ స్కోరర్ నితీశ్ (41) కావడం విశేషం. జైస్వాల్, పడిక్కల్ ఖాతా తెరవకుండానే వెనుదిరగ్గా.. కోహ్లి అనూహ్య బౌన్స్ కు బలవగా.. రిషభ్ పంత్ (37)తో కలిసి నితీశ్ జట్టు స్కోరును 100 దాటించాడు. ఈ మ్యాచ్ లో నితీశ్ తక్కువ పరుగులే చేసినా అతడు కనబర్చిన ఆత్మవిశ్వాసం మాత్రం అందరినీ ఆకట్టుకుంది. ఐపీఎల్ లో సన్ రైజర్స్ కెప్టెన్, ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ బౌలింగ్ లో అప్పర్ కట్ తో నితీశ్ కొట్టిన సిక్సర్ హైలైట్ గా నిలిచింది. దీంతో టీమ్ ఇండియా 150 పరుగులు చేసింది. 9 వికెట్లు కోల్పోయిన దశలో మరిన్ని పరుగులు చేసే క్రమంలో నితీశ్ చివరి వికెట్ గా వెనుదిరిగాడు. %ూశ్రీంశీ =ఖు౦% - తండ్రికి మించిన తనయుడు కాబోతున్నాడా? అతడి ఊచకోత రేంజ్ తెలిస్తే? బుమ్రా దెబ్బకు బెంబేలు 150 పరుగులకే టీమ్ ఇండియాను చుట్టేసిన ఆనందంతో బ్యాటింగ్ కు దిగిన ఆతిథ్య కంగారూలకు కెప్టెన్ బుమ్రా చుక్కలు చూపించాడు. కచ్చితమైన లెంగ్త్ లో అతడు వేస్తున్న బంతులకు ఆస్ట్రేలియా బ్యాట్స్ మెన్ బెంబేలెత్తిపోయారు. మరీ ముఖ్యంగా ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్ మన్ స్టీవ్ స్మిత్ ను మొదటి బంతికే వికెట్ల ముందు బుమ్రా దొరకబుచ్చుకున్న తీరు అద్భుతం. స్మిత్ రివ్యూ కూడా అడగలేదు. కొత్త ఓపెనర్ మెక్ స్వీనీ (10), ఖవాజా (8)లనూ బుమ్రా నిలదొక్కుకోనీయలేదు. అద్భుతమైన బంతికి ఖవాజా స్లిప్ లో కోహ్లికి క్యాచ్ ఇచ్చాడు. ఆసీస్ కెప్టెన్ కమిన్స్ (3) బుమ్రా బౌలింగ్‌లో వికెట్ కీపర్ పంత్ కు క్యాచ్ ఇచ్చాడు. కాగా, ఈ మ్యాచ్ లో నితీశ్ రెడ్డితో పాటే అరంగేట్రం చేసిన పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్ హర్షిత్ రాణా.. ప్రమాదకర బ్యాట్స్ మన్ ట్రావిస్ హెడ్ (11)ను బౌల్డ్ చేశాడు. హైదరాబాదీ సిరాజ్‌ల్ రౌం మి ఆడర్చెల్ మార్ష్ (6), కీలక బ్యాట్స్ మన్ మార్నస్ లబుషేన్ (2బీ 52 బంతుల్లో)ను బలిగొన్నాడు. చిక్కినట్టేనా? తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఇంకా 83 పరుగులు వెనుకబడి ఉంది. మూడు వికెట్లు చేతిలో ఉన్నాయి. వీటిని వెంటనే తీసివేయాలి. ఆధిక్యం 70 పరుగులైనా దక్కాలి. ఆపై 200 పరుగులు చేస్తే టెస్టు మ్యాచ్ మన చేతుల్లోకి వచ్చినట్లే. కాగా, తొలి రోజే 17 వికెట్లు పడిన పెర్త్ టెస్టు మూడో రోజుకు మించి జరగకపోవచ్చు. లేదా పిచ్ బ్యాటింగ్ కు సహకరిస్తే నాలుగో రోజుకు దారితీయొచ్చు.




## ఐపీఎల్ డేట్లు వచ్చేశాయ్..
# వచ్చే 3 సీజన్లకూ.. ఈసారి 8 రోజుల ముందే




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ సీజన్ ఎన్నో మార్పులు.. అంతకుమించిన హంగామాతో అభిమానులను అలరించనుంది.. దీనికి ముందు మరో రెండు రోజుల్లో జరిగే మెగా వేలం మరింత మజా అందించడం ఖాయం. పది జట్లలో నాలుగు జట్లకు కెప్టెన్లు మారారు.. పది జట్లు సగటున ఐదుగురు ఆటగాళ్లనే రిటైన్ చేసుకున్నాయి. కొన్నిటి దగ్గర భారీగా డబ్బుంది. మరికొన్ని భారీగా డబ్బు ఖర్చు పెట్టే ప్లానింగ్ లో ఉన్నాయి. మరి.. అసలు సీజన్ స్టార్ట్ ఎప్పుడు?

### 8 రోజుల ముందే..

2024లో ఐపీఎల్ కు మినీ వేలం జరిగింది. ఇందులోనే ఆస్ట్రేలియా పేస్ ద్వయం కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్, స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ ను రూ.20 కోట్లు, రూ.25 కోట్లకు కొనుగోలు చేశాయి సన్ రైజర్స్ హైదరాబాద్, కోల్ కతా నైట్ రైడర్స్. మరి, రిషభ్ పంత్ వంటి సూపర్ హిట్టర్ మెగా వేలంలో నిలిచిన వేళ ఇంకెంత కుమ్మరిస్తాయో..? కాగా, 2024 సీజన్ లో మార్చి 22న ఐపీఎల్ మొదలైంది. మే 26వ తేదీ వరకు టోర్నీ సాగింది. అంటే 2 నెలల 4 రోజులు. 64 రోజులు.

### ఈసారి 71 రోజులు

గత సీజన్ తో పోలిస్తే ఈసారి మాత్రం 8 రోజుల ముందుగానే ఐపీఎల్ రానుంది. చలి కాలం వెళ్లిపోయి అలా వేసవి మొదలవందో లేదో..? ఆ నులివెచ్చటి వాతావరణంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ సీజన్ షురూ కానుంది. మార్చి 14 నుంచి ధనాధన్ ధమాకా ఢంకా మోగనుంది. మే 25 వరకు సాగనుంది. మొత్తమ్మీద 71 రోజుల పాటు సీజన్ నడవనుంది. తొలిసారిగా ఐపీఎల్ సీజన్ 70 రోజులకు మించి సాగనుండడం విశేషం.

### వచ్చే మూడు సీజన్లకూ..

అనుకోకుండా.. చడీచప్పుడు లేకుండా.. ఐపీఎల్ 18 సీజన్ తో పాటు వచ్చే రెండు సీజన్లకు సంబంధించి తేదీలను విడుదల చేశారు. 2026 సీజన్ మార్చి 15 నుంచి మే 31, 2027 సీజన్ మార్చి 14 నుంచి మే 30 వరకు నడవనుంది. అంటే.. వచ్చే ఏడాది 2 నెలల 16 రోజులు, ఆపై వచ్చే ఏడాది 2 నెలల 17 రోజులు కొనసాగనుంది. ఈ మేరకు బీసీసీఐ.. ఆయా ఫ్రాంచైజీలకు ఈ మెయిల్ చేసింది.

ఈ ఏడాది 75 మ్యాచ్ లు.. ఆపై 84, 94

వచ్చే మార్చి 14 నుంచి మొదలయ్యే సీజన్ లో 74 మ్యాచ్ లు ఉన్నాయి. గత మూడు సీజన్ల మాదిరిగానే ఈసారీ మ్యాచ్ లు జరగనున్నాయి. అయితే, 2025, 2026 సంవత్సరాల్లో రోజులు పెరిగిన నేపథ్యంలో 84 మ్యాచ్ లు, 94 మ్యాచ్ లు నిర్వహించనున్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com